

18 వ వసంతంలోకి


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్





శుక్రవారం 14 ఫిబ్రవరి 2025 పేజీలు 9


### మైక్రో సాఫ్ట్ మరో కొత్త క్యాంపస్‌ను ప్రారంభించుకోవడం

# గర్వంగా ఉంది

- సీఎం రేవంత్ రెడ్డి
- మైక్రోసాఫ్ట్ విస్తరణతో యువతకు మరిన్ని ఉద్యోగాలు....భవిష్యత్తు అంతా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌దే
- మైక్రోసాఫ్ట్ నూతన భవనాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి






శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : ప్రముఖ దిగ్గజ ఐటీ కంపెనీ మైక్రోసాఫ్ట్ హైదరాబాద్ గచ్చిబౌలిలో ఏర్పాటు చేసిన కొత్త క్యాంపస్ను సీఎం రేవంతడ్డి గురువారం మంత్రి శ్రీధర్బాబు, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్, మైక్రోసాఫ్ట్ ఇండియా డెవలప్మెంట్ సెంటర్ మేనేజింగ్ డైరెక్టర్ రాజీవ్ కుమార్,పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరెకపూడి గాంధీలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం, మైక్రోసాఫ్ట్కు రాష్ట్ర ప్రభుత్వానికి మధ్య కీలక ఒప్పందం కుదిరింది. ఒప్పందంలో భాగంగా ప్రభుత్వ భాగస్వామ్యంతో ఏఐ సిటీలో మైక్రోసాఫ్ట్ సరికొత్త ఏఐ సెంటర్ను ఏర్పాటు చేయనున్నది. ఏఐ రంగంలో కొత్తగా రూ. 15వేల కోట్లు పెట్టుబడులు పెట్టనున్నట్లు మిగతా 2లో

## ఆర్యవైశ్యుల అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే

కొంపల్లి మేజర్ న్యూస్ : ఆర్యవైశ్యుల అభివృఎద్ధి కోసం పాటుప డతానని ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ అన్నారు. గురువారం కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నూతనంగా ఏర్పడిన చింతల్ కుత్బుల్లాపూర్ ఆర్యవైశ్య సంఘం కార్యవర్గ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ని వారి నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ మిగతా 2లో



### ఎస్సీ,ఎస్టీ కేసులను వేగవంతంగా

# పరిష్కారం చేయాలి

**జిల్లా అదనపు కలెక్టర్-ఎమ్మెల్యే శ్రీగణేష్**




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃఎస్సీ,ఎస్టీ,పి.ఓ.ఏ. ఆక్ట్ కింద నమోదైన అట్రాసిటీ కేసులను వేగవంతంగా పరిష్కారం చేయాలని హైదరాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ ముకుందరెడ్డి,సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఏమ్మెల్యే శ్రీగణేష్‌లు అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా స్థాయి విజిలెన్స్,మానిటరింగ్ కమిటీ సమావేశంలో వారు పాల్గొని ఏస్సీ,ఎస్టీ,పిఓఏ యాక్ట్ కింద నమోదైన కేసులపై కమిటీ సభ్యులతో సమీక్షించారు. జిల్లాలో ఈ యాక్ట్‌కింద నమోదైన కేసులను వేగవంతంగా పరిష్కారం చేయాలని వారు సూచించారు. జిల్లా స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు లేవనెత్తిన పలు అంశాలు, బాధజతులు లేవనెత్తిన పలు అంశాలపై చర్చించారు. గౌరవ కమిటీ సభ్యులు సూచించిన ప్రకారం తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలన్నారు. దాడులకు గురిఅయిన బాధితులు ధైర్యంచేసి కేసు నమోదు చేయడ మే కష్టంగా ఉంటుందని,ఆలాంటి సమయంలో వారిని ఇబ్బంది పెట్టకుండా వెంటనే ఎఫ్.ఐ.ఆర్. నమోదు చేయాలని పోలీసు అధికారులను సూచించారు. ఆలస్యమైతే నిందితులు బాధితులను భయపెట్టే అవకాశం ఉంటుందని,అట్రాసిటీ కేసులకు సంబంధించిన కుల ధృవీకరణ పత్రాలు వారం రోజుల్లోగా మంజూరు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఏస్సీ,ఎస్టీ విజలెన్స్ కమిటీ సభ్యులు బి. రాంప్రసాద్,ఇటిక గోపి, డి. సుదర్శన్ బాబు, పులి కల్పన,డి.సి.పి. మనోహర్,సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఆర్. కోటాజీ, ఆర్డీవోలు కె. రామకృష్ణ, పి. సాయిరాం,పలువురు ఏ.సి.పి.లు,వివిధ శాఖల అధికారులు,బాధితులు తదితరులు పాల్గొన్నారు.




# విద్యార్థులకు పెన్నులు, పెన్సిళ్లు ప్రదానం

## ఘనంగా భారత కోకిల సరోజినీ నాయుడు జన్మదినం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :సరోజినీ నాయుడు, స్వాతంత్ర సమరయోధులు చూపిన దేశభక్తి ని నేటి యువకులు, విద్యార్థులు ఆదర్శంగా తీసుకొని దేశ సమైక్యతకు అభివృఎద్ధికి పాటుపడాలని వికాస్ భారతి చారిటబుల్ ట్రస్ట్ మేనేజింగ్ డైరెక్టర్ చైర్మన్ రామ్ గోపాల్ రెడ్డి అన్నారు. సరోజినీ నాయుడు జయంతి సందర్భంగా గురువారం సుల్తాన్ బజార్ లోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో సరోజినీ నాయుడు జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులకు పెన్నులు, పెన్సిళ్లు పంచిపెట్టారు. 1979లో నాంపల్లిలో బెంగాలీ సాంప్రదాయ కుటుంబంలో జన్మించి ,11వ ఏటనే రచయితగ్గా మారారన్నారు. ఆమె తెలివికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ప్రశంసించి లండన్ దేశం కు ప్రభుత్వం ఖర్చుతో పంపిందన్నారు. ఆబిడ్స్ లోని గ్రామర్ స్కూల్లో విద్యను అభ్యసించింది సరోజిని నాయుడు బ్రిటిష్ రాజుకు వ్యతిరేకంగా భారత స్వాతంత్ర ఉద్యమంలో ప్రముఖ పాత్ర పోషించారని ఉన్నారు. భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన తరువాత యునైటెడ్ ఫ్రాన్స్ మొదటి గవర్నర్గా పనిచేశారని, 1925 సంవత్సరంలో ఆల్ ఇండియా కాంగ్రెస్ ప్రెసిడెంట్గా కూడా పనిచేశారని చెప్పారు. అదే కాకుండా 1949లో తొలి మహిళ గవర్నర్గా ఉత్తరప్రదేశ్ కు పని చేశారని అన్నారు. సుల్తాన్ బజార్లో నిర్మించిన నూతన భవనాన్ని 22న ప్రారంభోత్సవం సందర్భంగా దానికి సరోజిని నాయుడు గారి పేరు పెట్టారని గౌరవనీయులైన ముఖ్యమంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో దినేష్ పంచాల్, ఉపాధ్యాయురాలు హెలెన్ పద్మజ ,స్మ్మ , ఉపాధ్యాయులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని సరోజిని నాయుడుకు నివాళులర్పించారు.

## గృహ జ్యోతి పథకంలో లబ్దికోసం దరఖాస్తు చేసుకున్నవారు తప్పులను సరిదిద్దుకోండి-డిఈటి సుధీర్




సిటీబ్యూరో,మేజర్న్యూస్ః రాష్ట్ర ప్రభుత్వం 200 యూనిట్లలోపు విద్యుత్ను వాడుతున్న విద్యుత్ వినియోగదారుల సంక్షేమార్ధం ప్రత్యేకంగా ప్రవేశపెట్టిన "గృహజ్యోతి" పథకంను అర్హులైన లబ్దిదారులు పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని, ఈ పథకంలో దరఖాస్తు చేసుకునేటపుడు, కొందరి దరఖాస్తు ఫారాల్లో తప్పుల కారణంగా వారు గృహ జ్యోతి పథకంలో తగిన లబ్ది చేకూరలేదని టిజిఎస్పిడిసిఎల్ సెంట్రల్ సర్కిల్ మెహిదీపట్నం డివిజన్ సిటీ-7 డివిజనల్ ఇంజినీర్ టి. సుధీర్ తెలిపారు. గురువారం మెహిదీపట్నం రేతిబౌలిలోని ఆయన కార్యాలయంలో "మేజర్న్యూస్"తో టి. సుధీర్ మాట్లాడుతూ ప్రజా పాలన దరఖాస్తు ఫారంలో గృహజ్యోతి పథకంకింద దరఖాస్తు చేసుకున్న వారిలో కొందరి దరఖాస్తు ఫారంలో తప్పులు దొర్లడంవల్ల,ఆ దరఖాస్తులు రిజక్ట్ అయ్యావని, అందుకే వారికి గృహజ్యోతి పథకంలో తగిన లబ్ది చేకూరలేదని,అలాంటి వారు తిరిగి సంబంధిత బల్దియా వార్డు కార్యాలయాల్లో తిరిగి దరఖాస్తు చేసుకుంటే,గృహజ్యోతి పథకంలో పూర్తిగా లబ్ది చేకూరుతుందన్నారు. ఆలా కాకుండా ఏమాత్రం పట్టించుకోకుండా ఉంటే, గతంలో మాదిరిగా విద్యుత్ బిల్లులు వస్తాయని,దీనివల్ల వారిమీదే అధిక భారం పడుతందని,దరఖాస్తు ఫారాల్లో తప్పుల కారణంగా గృహజ్యోతి పథకంలో లబ్దికి నోచుకోలేనివారు, సత్వరమే బల్దియా వార్డు కార్యాలయానికివెళ్ళి దరఖాస్తు చేసుకుంటే, ప్రతి నెల 200 యూనిట్లలోపు విద్యుత్ను ఉచితం గా పొందేందుకు తగిన అవకాశం కలుగుతుందని, ఈ అవకాశాన్ని విద్యుత్ వినియోగదారులు పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. పాత విద్యుత్ బకాయిలన్ని పూర్తిగా కట్టినపుడే, గృహజ్యోతి పథకంలో పూర్తి స్థాయిలో లబ్ది చేకూరు తుందన్నారు. మెహిదీప ట్నం డివిజన్ సిటీ-7 పరిధిలో 10 విద్యుత్ సెక్షన్ కార్యాలయాలు, మూడు ఆపరేషన్ సబ్ డివిజన్లు, రెండు ఈ.ఆర్.ఓ. కార్యాలయాలు, సి.బి.డి. ఏ.డి.ఈ.లు,సెక్షన్ ఏ.ఈ.లు,కార్యాలయ సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారని డి.ఈ. టి. సుధీర్ తెలిపారు..

### సూచిరిండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 16న పబ్లిక్ గార్డెన్స్, లలితా కళా తోరణం లో సర్.సి.వి రామన్ యంగ్ జీనియస్ అవార్డుల ప్రధానం

సోమాజిగూడ /మేజర్ న్యూస్ : ప్రముఖ సామాజిక సేవాసంస్థ సుచిరిండియా ఫౌండేషన్ 32వ సర్.సి.వి రామన్ టాలెంట్ సెర్చ్ పరీక్షను జాతీయ మరియు రాష్ట్ర స్థాయిలో వివిధ పాఠశాలల్లో నిర్వహించింది. దేశ వ్యాప్తంగా మరియు తెలుగు రాష్ట్రాల పరిధిలో నిర్వహించిన 32వ జాతీయ స్థాయి సైన్స్ టాలెంట్ సెర్చ్ పరీక్షల్లో 20 మందికి గోల్డ్ మెడల్స్, 40 మంది ర్యాంకర్స్ కి మరియు 400 డిస్ట్రిక్ ర్యాంకర్స్ కి, 20 మందికి గురుబ్రహ్మ మరియు ఛత్రలయా పురస్కార అవార్డ్లు, రాష్ట్రా స్థాయి మెడల్స్ మరియు జిల్లా స్థాయి ర్యాంక్స్ వచ్చిన యువ టాలెంట్ విద్యార్థులకు పబ్లిక్ గార్డెన్స్, లలితా కళా తోరణం లో ప్రదానం చేయనున్నారు అని సూచిరిండియా ఫౌండేషన్ నిర్వహకులు లయన్ కిరణ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా డా"లయన్ కిరణ్, సూచిరిండియా అధినేత, (కాన్సల్ జనరల్ రిపబ్లిక్ ఆఫ్ బల్గేరియా తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్) మరియు సినీనటుడు రావు రమేష్ పాల్గొనున్నారు.

## మైక్రో సాఫ్ట్ మరో కొత్త క్యాంపస్‌ను ప్రారంభించుకోవడం

# గర్వంగా ఉంది

**మొదటి పేజి తరువాయి :**మైక్రోసాఫ్ట్ ప్రకటించింది. అలాగే రాష్ట్రంలో 1.2లక్షల మందికి ఏఐలో శిక్షణ ఇచ్చేందుకు మూడు కొత్త కార్యక్రమాలను ప్రారంభించనున్నది. అడ్వాంటేజ్ తెలంగాణ కార్యక్రమం కింద రాష్ట్రంలోని 500 ప్రభుత్వ పాఠశాలల్లో ఏఐ కోర్సును పరిచయం చేసేందుకు మైక్రోసాఫ్ట్ ఏఐ ఫౌండేషన్స్ అకాడమీ ప్రారంభించనున్నది. దాంతో దాదాపు 50వేల మంది విద్యార్థులకు శిక్షణ ఇస్తుంది. ఏఐ ఇండస్ట్రీ ప్రో పేరుతో మరో కార్యక్రమాన్ని చేపడుతుంది. 20వేల మంది నిపుణులకు నైపుణ్యాభివృఎద్ధి కోసం శిక్షన ఇస్తుంది. ఏఐ-సీఓఈని ఏర్పాటు చేసి ఏఐ గవర్న్ ఇనిషియేటివ్ పేరుతో 50వేల మంది అధికారులకు ఏఐ, సైబర్ సెక్యూరిటీ, డిజిటల్ ప్రొడక్టివిటీ తదితర కీలక రంగాల్లో శిక్షణ ఇవ్వనున్నది. అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అభివృఎద్ధితో పాటు రాష్ట్రంలో హైపర్ స్కేల్ ఏఐ డేటా సెంటర్లలో పెట్టుబడులు రెట్టింపు చేస్తామని ప్రకటించింది. ఈ సందర్భంగా సీఎం రేవంతడ్డి మాట్లాడుతూ మైక్రోసాఫ్ట్కు ధన్యవాదాలు తెలిపారు. హైదరాబాద్కు మైక్రోసాఫ్ట్కు మధ్య విడదీయలేని సుదీర్ఘ అనుబంధం ఉందన్నారు. హైదరాబాద్లో కొత్త ఫెసిలిటీని ప్రారంభించడం మనందరికీ గర్వకారణమన్నారు. హైదరాబాద్తో కలిసి చేస్తున్న ప్రయాణంలో ఇదొక మైలురాయిగా నిలుస్తుందన్నారు. హైదరాబాద్ నేడు ప్రపంచంలోనే టెక్నాలజీ పవర్ హౌస్గా, సరికొత్త ఆవిష్కరణలకు, ప్రపంచ ప్రతిభను ఆకర్షించే నగరంగా మారిందన్నారు. మైక్రోసాఫ్ట్ భాగస్వామ్యంతో భవిష్యత్తు మరింత ఉన్నతంగా ఉంటుందని.. తెలంగాణపై నమ్మకం ఉంచిన మైక్రోసాఫ్ట్ నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు. మైక్రోసాఫ్ట్ నిబద్ధత తెలంగాణ రైజింగ్ విజన్కు తోడవుతుందన్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్లో ఏఐ సెంటర్ ఏర్పాటుకు మైక్రోసాఫ్ట్ ప్రతినిధులతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు పాల్గొన్నారు.



## ఆర్యవైశ్యుల అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే


**మొదటి పేజి తరువాయి :**సంఘం అభివృఎద్ధికై తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు. సంఘంలోని ప్రతి ఒక్కరూ కలిసిమెలిసి ఉంటూ ఎటువంటి సమస్యలు ఉన్న తన దృఎష్టికి తీసుకురావాలని వాటి పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుంటానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సలహాదారులు ఎడుకుల కృఎష్ణమూర్తి గుప్త, అధ్యక్షులు గోపన్న మురళీకృఎష్ణ గుప్త, అధ్యక్షులు జూలూరి విజయ గుప్త, మన కార్యదర్శి మహంకాళి ప్రభు రాజ్ గుప్త, కోశాధికారి కృఎష్ణ కుమార్ గుప్త, వైస్ ప్రెసిడెంట్ జూలూరి వీరేందర్ గుప్త, ఆర్గనైజింగ్ సెక్రటరీ ముడికి సిద్ది రాములు గుప్త, కార్యవర్గ సభ్యులు ఎర్రం రమేష్ గుప్త, ఎర్రం రాజయ్య గుప్త, సత్యప్రసాద్ గుప్తా, భద్రయ్య గుప్త, శ్యామల రాజు గుప్త, శ్రీరాములు రమేష్ గుప్త తదితరులు పాల్గొన్నారు.

### అదనపు తరగతుల నిర్మాణం కోసం ప్రభుత్వ స్థలం కేటాయింపు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : బాచుపల్లి, ప్రభుత్వ స్కూల్ నందు అదనపు తరగతుల నిర్మాణం కోసం ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలని పలుమార్లు ఆకుల సతీష్ అడిషనల్ కలెక్టర్ ని కలిసి విన్నవించారు. ఆయన సానుకూలంగా స్పందించి ప్రజాస్తులు కాపాడటమే కాకుండా పేద మధ్యతరగతి ప్రజలు చదువుకుననే స్కూలు భవనాల నిర్మాణం కోసం ప్రభుత్వ స్థలం కేటాయించెందుకు అడిషనల్ కలెక్టర్ చర్యలు తీసుకున్నారు. ఈ మేరకు గురువారం ఎమ్మార్వో, వాటర్ వర్క్స్ విద్యాశాఖ అధికారులతో కలిసి ప్రభుత్వ స్థలం కేటాయించడం కోసం సర్వే చేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్వే చేయడానికి ఉత్తర్వులు ఇచ్చిన అడిషనల్ కలెక్టర్, ఎమ్మార్వో, రెవెన్యూ సర్వే అధికారులకు విద్యాశాఖ అధికారులకు ఆకుల సతీష్ ధన్యవాదాలు తెలిపారు.

### పలు వేడుకల్లో పాల్గొన్న శంభీపూర్ క్రిష్ణ



దుండిగల్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్, మేడ్చల్ నియోజకవర్గ పరిధిలో జరిగిన వివిధ శుభకార్యాలు, వివాహ వేడుకలు, సత్యనారాయణ స్వామి వ్రతం కార్యక్రమాలలో గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివాహ వేడుకల్లో నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా కృషి కొలన్ శ్రీనివాస్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా కృఎషి చేస్తూ, వారి అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని కొలన్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. గురువారం 191 నివాసులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డిని కలిసి కాలనీలో పలు సమస్యలను వివరించడం జరిగింది. అయన సానుకూలంగా స్పందిస్తూ తన దృఎష్టికి వచ్చే ప్రతి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు, సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, లక్ష్మి, కాళీమా, దశరథ్, సుధాకర్, మోహన్, రాజేందర్, కోటేష్, శివ, ఉదయ్, ప్రేమ్, ఉదయ్, అంబిక, పాపమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి ఏకపక్షంగా చేసిన ఎస్సీ వర్గీకరణ ను తక్షణమే రద్దు చేయాలి

## నేడు రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు : వడ్లమూరి



హైదరాబాద్ / మేజర్ న్యూస్ :తెలంగాణ లో, రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఎస్సీ వర్గీకరణ ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ, నేడు (ఈ నెల14 ) న రాష్ట్ర వ్యాప్తంగా %ణతీ%. అంబేద్కర్ విగ్రహాల వద్ద ఆందోళన. నిరసన ప్రదర్శన లు నిర్వహించాలని మాలమహానాడు (డాక్టర్ : వి. ఎల్. రాజు)జాతీయ కమిటీ గౌరవ అధ్యక్షులు సుప్రీం కోర్ట్ న్యాయవాది వడ్లమూరి కృష్ణ స్వరూప్ పిలుపు ఇచ్చారు. ఎస్సీ జాబితా లోని 57 కులాలకు రిజర్వేషన్ అవకాశాలు లేకుండా కాంగ్రెస్ సర్కార్ మెజారిటీ దళిత కులాలకు అన్యాయం చేసారని ఆరోపించారు.మాలలను తక్కువ జనాభా గా చూపించి, కుట్ర పూరతంగాప్రభుత్వం మాలలకు ఐదు శాతం రిజర్వేషన్ లు కేటాయించి మాల సామాజిక వర్గాలకు తీవ్ర ద్రోహం చేసారన్నారు. జరిగిన అన్యాయం పై కోల్పోయిన రిజర్వేషన్ హక్కులను పెద్ద ఎత్తున పోరాటం. తిరుగుబాటు చేసి సాధించికోకపోతే జాతి కి బానిసత్వం తప్పదన్నారు.14 వ తేదిన హైదరాబాద్ లోని ట్యాంక్ బండ్. డాక్టర్. బి. ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద ఉదయం 11 గంటలకు ఆందోళన ప్రదర్శన చేపడుతున్నామని.ఈ కార్యక్రమం నకు మాల జాతి బిడ్డలు.మాల మహానాడు సంఘాలు.( జె. ఏ. సి ) నేతలు. మాల అడ్వకేట్లు. మహిళ విభాగం కార్యకర్తలు వర్గీకరణ కు వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న దళిత బహుజన పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరు కావాలని. ఈ ఆందోళన కార్యక్రమం ను విజయవంతం చేయాలని కృష్ణ స్వరూప్ పిలుపు ఇచ్చారు.

# అమెరికాలోని విదేశీయుల పట్ల ట్రంప్ ప్రభుత్వం చర్యలు అమానవీయం : ఐప్సో

ముషీరాబాద్ మేజర్ న్యూస్ : అమెరికాలోని విదేశీయుల పట్ల అక్కడి ప్రభుత్వం వ్యవహారిస్తున్న తీరు దుర్మార్గమని పంపించడాన్ని అఖిల భారత శాంతి సంఘీభావ సంఘం నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అమెరికాలో అక్రమంగా ఉండడంతో పాటు పార్ట్ ఉద్యోగాలు చేస్తున్నారంటూ వారి చేతులకు కాళ్లకు ఇనుప సంకెళ్ళు వేసి సైనిక విమానంలో అవమానకర పద్ధతిలో వారి దేశాలకు తిరిగి పంపించడానితీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. అఖిల భారత శాంతి సంఘీభావ సంఘం తెలంగాణ రాష్ట్ర కమిటి (ఐప్సో) ఆధ్వర్యంలో విదేశీయుల పట్ల అమెరికా ప్రభుత్వం వ్యవహారిస్తున్న తీరునునిరసిస్తూ మానవ హక్కులను అంతర్జాతీయ న్యాయ సుత్రాలను కాపాడాలని డిమాండ్ చేస్తూ గురువారం హైదరాబాద్ ట్యాంక్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో ఎఐపిఎస్ జాతీయ నేత మాజీ ఎం ఎల్ పీస్ అవార్డు గ్రహీత కె.యాదవరెడ్డి, ఐప్సో జాతీయ అధ్యక్ష వర్గ సభ్యులు ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కాన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్, రాష్ట్ర సమ న్వయ




ప్రధాన కార్యదర్శి కెవిఎల్, ప్రధాన కార్యదర్శి జి. నాగేశ్వరరావు పాల్గొ న్నారు.

# బల్దియా మేయర్ విజయలక్ష్మికి గో మాత జ్ఞాపికను అందజేసిన లవ్ ఫర్ కౌ ఫౌండేషన్ చైర్మన్ జస్మత్ పటేల్







సిటీబ్యూరో,మేజర్న్యూస్ః ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని లవ్ ఫర్ కౌ ఫౌండేషన్ తరపున మార్చి,2వ తేదిన సికింద్రాబాద్లోని గుజరాతి స్కూల్లో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు లవ్ ఫర్ కౌ ఫౌండేషన్ చైర్మన్ జస్మత్ పటేల్ తెలిపారు. ఈ వేడుకల్లో మహిళా సంఘ సేవకురాళ్ళకు, వివిధ రంగాల్లో తమ ప్రతిభను కనబరుస్తున్న మహిళలకు ప్రత్యేకంగా సత్కరించి,మెమోంటోలను అందజేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ సందర్భంగా బల్దియా మేయర్ విజయలక్ష్మి గారిని కల్సి ఆమెకు గోమాత జా పికను అందజేసి, మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో రిధేష్ జాగిర్దార్, రంజనా షా, పరమేశ్వరి శర్మ, తరుణ్ మెహతా, ముఖేష్ చౌహాన్, ఆర్.కె.జైన్, మేఘనా జైన్, ప్రొ. రాకేష్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# మూడుసార్లు డ్రంక్అండ్ డ్రైవ్లో పట్టుబడ్డ వ్యక్తిని పట్టుకున్న గోషామహల్ ట్రాఫిక్ పోలీసులు

సిటీబ్యూరో,మేజర్న్యూస్ః చాంద్రాయణ్గుట్ట బాబానగర్ ప్రాంతానికి చెందిన డ్రైవర్గా పనిచేస్తున్న మహ్మద్ ఆషరాఫ్ (45),డ్రంక్ అండ్ డ్రైవ్లో మూడు సార్లు పోలీసులకు పట్టుబడి, నాలుగోసారి పట్టుబడి, ఏకంగా జైలుకు వెళ్ళాడు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను గోషామహల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ డి. బాలాజీ తెలిపిన వివరాల ప్రకారం....బాబానగర్కు చెందిన మహ్మద్ ఆషరాఫ్ అనే వ్యక్తి ఒకే ఏడాదిలో మొదటి సారిగా ఫలక్నుమా పి.ఎస్.,ఆసిఫ్నగర్ పి.ఎస్.,చాంద్రాయణ్గుట్ట పి.ఎస్. నాలుగోసారి ఏకంగా గోషామహల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్లో పట్టుబడడంతో, అతన్ని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్లోని మనోరంజన్ కాంప్లెక్స్లోగల 12వ జె.ఎం.ఎఫ్.సి. కోర్టులో న్యాయమూర్తి ఏదుట హాజరు పరుచగా, కోర్టు అతనికి 10 రోజుల జైలు శిక్షా, రూ.3,300ల జరిమానాను విధించడం జరిగిందని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బాలాజీ తెలిపారు.

## సమన్వయంతో అభివృద్ధికి కృషి : కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : ప్రజాప్రతినిధులు అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ కొంపల్లి మున్సిపల్ అభివృఎద్ధికి కృఎషి చేయాలని కూన శ్రీశైలం గౌడ్ నూతన కమిషనర్ క్రిష్ణారెడ్డికి సూచించారు. గురువారం కొంపల్లి మున్సిపల్ నూతన కమిషనర్ క్రిష్ణారెడ్డి కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో తన నివాసం వద్ద మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ నూతన కమిషనర్ కి శుభాకాంక్షలు తెలియజేశారు. విధి నిర్వహణలో ప్రజలకు, కొంపల్లి అభివృఎద్ధికి కృఎషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో కొంపల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రశాంత్ గౌడ్, కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మి దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# న్యాయమూర్తిపై దాడి హేయమైన చర్య

### తెలంగాణ సామాజిక చైతన్య వేదిక అధ్యక్షులు, హై కోర్ట్ న్యాయవాది నర్రి స్వామి కురుమ



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃవిధి నిర్వహణలో భాగంగా ముద్దాయికి శిక్ష విధించిన న్యాయమూర్తిపై దాడి చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించాల్సిన అవసరం ఉందని తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అద్యక్షులు, లాయర్స్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ వర్కింగ్ ప్రసిడెంట్, హై కోర్టు న్యాయవాది నర్రి స్వామి కురుమ డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా కోర్టులో న్యాయమూర్తిపై దాడి చాలా దుర్మార్గమైన చర్య అని తీవ్రంగా ఖండించారు. ఈ చర్య జరుగుతున్న సమయంలో ప్రేక్షక పాత్ర పోషించిన పోలీసుల పైన కూడా కఠిన మైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. చర్యకు పాల్పడిన ముద్దాయిని వెంటనే ఉరిశిక్ష అమలు చేయాలని, అపుడు మాత్రమే న్యాయవ్యవస్థపై ప్రజలకు నమ్మకం ఉంటుందని నర్రి స్వామికురుమ అభిప్రాయం వ్యక్తం చేశారు.

## భాగ్యనగర్ శ్రీరామ నవమి ఉత్సవ కమిటీ సమావేశం



అబిడ్స్ జోన్ ఇన్ఛార్జ్,మేజర్న్యూస్ః కోఠి ఆంధ్రా బ్యాంక్లోని హస్మత్గంజ్లో భాగ్యనగర్ శ్రీరామ నవమి ఉత్సవ కమిటీ చైర్మన్ డా. భగవంత్రావు,ప్రధాన కార్యదర్శి గోవింద్ రాఠిల సేతృత్వంలో గురువారం ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు మెట్టు వైకుంఠం, మహేంద్ర వ్యాస్,వై.బాబూగురులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ప్రధానంగా ప్రతి ఏటా మాదిరిగానే, ఈసారికూడ ఏప్రిల్,6వ తేదిన సీతారాంబాగ్లోని ఆలయంనుంచి శ్రీరామ్జీ శోభా యాత్రను చేపట్టాలని నిర్ణయించడం జరిగిందని వారు చెప్పారు. అదే రోజున శ్రీరామ్జీ కళ్యాణోత్సవ వేడుకలనుకూడ ఘనంగా నిర్వహిస్తున్నట్లు వారు చెప్పారు. ఉత్సవ కమిటీ ప్రధాన కార్యాలయాన్ని ఆఫ్జల్గంజ్నసిద్ధిఅంబర్బజార్లోని బహేతి భవన్లో ప్రారంభించేందుకు సమావేశంలో తగిన నిర్ణయం తీసుకోవడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఈ శోభయాత్రలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని యాత్రను విజయవంతం చేయాలని వారు కోరారు.

# మార్చి 6-9 తేదీలలో గ్రేటర్ నోయిడాలో ఇండియా వుడ్ ఫర్నిచర్ ఎక్స్పో

హైదరాబాద్, మేజర్న్యూస్: మార్చి 6-9 తేదీలలో ఇండియా వుడ్ అగ్రగామి వృత్తి పనులు, ఫర్నిచర్ తయారీ ప్రదర్శన, ఇండియా ఎక్స్పో మార్కెట్ సెంటర్ గ్రేటర్ నోయిడా, ఢిల్లీ ఎన్.సి.ఆర్లో జరుగుతుందని పేర్కొంది. ప్రపంచవ్యాప్త వృత్తి పనుల పోర్ట్ఫోలియోలో భాగమైన ఈ ప్రత్యేకమైన మైల్స్టో ఎడిషన్ ఇండియాను ఒక తయారీ శక్తిగా, వృత్తి పనులు, ఫర్నిచర్ రంగంలో ఒక ముఖ్యమైన ప్రపంచ నాయకుడిగా వెలుగు చూస్తున్న దిశగా ప్రతిబింబిస్తుందని వెల్లడించింది. ఇండియా వుడ్ 25 సంవత్సరాల వారసత్వం ప్రాదేశిక ప్రదర్శన నుండి ప్రపంచ వ్యాప్త ప్రభావం పనుల ఫర్చిచర్ తయారీ రంగాల విస్తరణలో కీలక పాత్ర పోషించింది. ప్రొడ్యూసర్లు, సరఫరాదారులు, సాంకేతిక నిపుణులు, వృత్తి పరిశ్రమ ప్రొఫెషనల్స్ని ఒక వేదికపై ఇస్తున్న ఈ ప్రదర్శన గత రెండు అంగడిన దశాబ్దాల్లో సాంకేతిక వృద్ధులు, సస్టైనబుల్ ప్రాక్టీసెస్ ప్రపంచస్థాయి సహకారాలను పునరుద్ధరించింది. ప్రస్తుతం భారత్ ప్రపంచంలో మొదటి ఐదు ఫర్నిచర్ తయారీదారులలో ఒకటిగా ఉందని ఫర్నిచర్ ఎగుమతుల సాధారణం 20 శాతం పెరుగుతున్నట్లు సూచిస్తుంది. 2025 భారత ఫర్నిచర్ మార్కెట్ విలువ యుఎస్డి 25.75 బిలియన్ అని అంచనా వేయబడింది. 2030లో ఇది యుఎస్డి 37 18 బిలియన్ వరకు చేరుకుంటుందని పేర్కొంది.

## పెద్దమ్మ తల్లి ఆలయంలో అన్నదానం

శామీర్ పేట, మేజర్ న్యూస్ ః తూము కుంట మున్సిపాలిటీ పరిధిలోని ఉప్పరపల్లి పెద్దమ్మతల్లి ఆలయంలో శ్రీ పెద్దమ్మ తల్లి అన్న ప్రసాద సేవా సమితి ఆధ్వర్యంలో బుధవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించ డంతోపాటు, భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. సమీప గ్రామాల భక్తులు పెద్ద సంఖ్యలో హాజరైన భక్తులు అమ్మవారిని దర్శించుకుని, ప్రేమతో సమర్పించిన అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.



IN THE COURT OF THE HON'BLEPRINCIPAL 1st ADD'L JUNIOR CIVIL JUDGE-cum-VII ADD'L. JUDICIAL MAGISTRATE OF FIRST CLASS, RANGA REDDY DIST, AT:: HAYATHNAGAR
OS. No. 46 OF 2025

BETWEEN:
1. Mekala Babu S/o. Late. Mekala Anjaiah, Aged about 45 years, Occ: Agriculture, R/o. H.NO.1-49, Qutubullapur, VTC Hayathnagar, Ranga Reddy Dist-501505. 2. Mekala Kondal S/o.Late Mekala Anjaiah, Aged about 37 years, Occ: Agriculture R/o. H. NO.1-49, Qutubullapur, VTC Hayathnagar, Ranga Reddy Dist-501505. 3. Allam Saritha W/o. A. Venu Gopal, D/o. Late. Mekala Anjaiah, Aged about 44 years, Occ:Household,.R/o.H.No.1-2-123/1, Yellareddyguda, Kapra, Ranga Reddy-500062. 4. K. Rani W/o. K.SaiBaba, D/o. Late.Mekala Anjaiah,Aged about 33 years, Occ: Household,R/o.20-236, Goutham Nagar, Malkajgiri,Hyd-500047. 5. Allam Manjula W/o. A.Mahesh, D/o. Late.Mekala Anjaiah, Aged about 34 years, Occ: Household, R/o. H.No.1-4-149 Tata Nagar, Bhuvanagiri Post, Bhongir-508116.
....PLAINTIFFS

AND
1. The Tahsildar, Mandal Revenue Officer Abdullapurmet, Telangana 500026
2. ALL CONCERNED ... DEFENDANTS

TO,
All Concerned,
The Defendants are hereby put to notice that above referred Plaintiffs have filed above suit for declaring them as legal heirs of Late Sri. MEKALA ANJAIAH & MEKALA RAMULAMMA. The above Hon'ble Court ordered for publication against the Defendant No.2 and posted said suit on 19-02-2025for their appearance. If any persons having any claim or objections etc, in the above regard may appear on said date before above Hon'ble Court at 10.30 A.M. either in person or through counsel and submit their version. If there are no such claims received on said date, this Hon'ble Court will proceed and dispose of suit hearing the other parties to suit.

//BY ORDER//
Sd/- B. PANDU RAJU, Advocate
Office # 12-1-508/92/1, Lalapet,
Sec-bad Mobile No. 9390605858

సూర్య
www.suryaa.com
శుక్రవారం
14 ఫిబ్రవరి 2025

# నేడు మాలలు తెలంగాణా రాష్ట్ర బంద్‌లో పాల్గొనండి

## మాల మహానాడు జాతీయ అధ్యక్షులు పబ్బతి శ్రీకృష్ణ పిలుపు



హైదరాబాద్, మేజర్ న్యూస్ : నేడు జరగనున్న తెలంగాణ రాష్ట్ర మాలజాతి శాంతియుత రాష్ట్ర బంద్ లో తెలంగాణా లోని మాలకులస్తులు పాల్గొని బంద్ ను విజయవంతం చేయాలని మాలమహానాడు జాతీయ అధ్యక్షులు. పబ్బతి శ్రీకృ ఎష్ణ పిలుపు నిచ్చారు. గురువారం బొగ్గుల కుంటలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో ఆయన మాట్లాడుతూ, వర్గీకరణ అంశంలో మాలలు తిరుగు బాటు ద్వారా, పాలక, ప్రతిపక్ష పార్టీలకు కనువిప్పు కలుగుతుందని శ్రీకృఎష్ణ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఎలాంటి ప్రత్యేక మైన వృఎత్తి లేనందున మాలలు తాము బ్రతుకు దెరువు కోసం అనేక వృఎతి పనులు చేశారని గుర్తు చేశారు. మాలలంతా ఒక్కటే అయినా, కొంతమంది బీజేపీ పార్టీ లో కొనసాగు తు న్న స్వార్ధ పరులను అక్కున చేర్చుకున్న మందకృఎష్ణ వారిని ఆర్ధికంగా ప్రలోభ పెట్టి మాదిగలకు వంత పాడేలా కుట్రను మాలలు గుర్తించరాని పబ్బతి కుండ బద్దలు కొట్టారు. అమాయక మాల ఉపకులలానేతలను ప్రలోభ పెట్టి ప్రత్యేక ఎస్సి గ్రూపుల్లో చేర్చాలని కోరేలా ప్రభుత్వం, మంద ఆడుతున్న విష నాటకమనిపబ్బతి ఆరోపించారు. మొత్తం రిజర్వేషన్లను తొలగించే పనిలో బీజేపీ ఉంటే, ఆ పార్టీ లో పనిచేయడమే తప్పు పైగా ఆ పార్టీ తరవున మందకృఎష్ణ తో మాలలు కలవడం తమను తామే విమర్శించుకోవడం కన్న తల్లి ని అవమానం చేసినట్లే నని మాల మహానాడు భావిస్తుందన్నారు. జనాభా లెక్కలు తప్పని మేం గతంలో మీడియా సాక్షి గా ప్రభుత్వాన్ని ప్రశ్నించాం మన్నారు. ఇప్పుడు అదే ప్రభుత్వం తిరిగి సకల జనుల సంఖ్యలను కచ్చితంగా లెక్కించాలని ప్రతీ వ్యక్తి చేత సంతకాలు తీసుకొని వాళ్ళకు ఒక రసీదు కూడా ఇవ్వాలని పబ్బతి ప్రభుత్వానికి సూచించారు. ఈ జనాభా లెక్కలు మొత్తం దేశమంత జరగాలని బీజేపీ ఎందుకు ఆ దిశగా ఆలోచన చేస్తలేదో తెలంగాణా బీజేపీ అందులో కేంద్ర మంత్రులు గా పనిచేస్తున్న కిషన్ రెడ్డి బండి సంజయ్ లు చెప్పాలని డిమాండ్ చేస్తూ రేపు జరగబోయే రాష్ట్ర బంద్ లో ప్రతీ మాల కులస్తులు పాల్గొనాలని మనవి చేస్తున్నామని పబ్బతి శ్రీ కృఎష్ణ అన్నారు.

# ఎపిలెప్సీ యొక్క స్పెక్ట్రమ్: అధునాతన చికిత్సా పరిష్కారాలకు రోగనిర్ధారణ



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ :మూర్ఛ గురించి అంకురా హాస్పిటల్ ఫర్ ఉమెన్ మరియు చిల్డ్రన్ పీడియాట్రిక్ న్యూరాలజిస్ట్ కన్సల్టెంట్ డాక్టర్ రమ్య బండి మాట్లాడుతూ మూర్ఛ అనేది అసాధారణ మెదడు కార్యకలాపాల కారణంగా పునరావృఎతమయ్యే మూర్ఛలతో కూడిన నాడీ సంబంధిత రుగ్మత. ఈ మూర్ఛలు అవగాహన, కండరాల నియంత్రణ, భావోద్వేగాలు మరియు ప్రవర్తనను ప్రభావితం చేస్తాయి. భారతదేశంలో, దాదాపు 12 మిలియన్ల మంది ప్రజలు (జనాభాలో 1శాతం ) మూర్ఛ వ్యాధితో జీవిస్తున్నారు, గ్రామీణ ప్రాంతాల్లో అధిక ప్రాబల్యం ఉంది. ప్రపంచవ్యాప్తంగా, 50 మిలియన్ల మంది ప్రజలు ప్రభావితమయ్యారు. 60 శాతం మంది వ్యక్తులకు, కారణం తెలియదు మరియు 30 శాతం మంది రోగులు మందులకు ప్రతిస్పందించరు. అదనంగా, మూర్ఛతో బాధపడుతున్న వ్యక్తులు నిరాశ మరియు ఆందోళనతో సహా మానసిక ఆరోగ్య సమస్యలను ముంచుకొచ్చే లేదా అనుభవించే అవకాశం ఎక్కువగా ఉంటుంది.మూర్ఛ అనేది పుట్టుకతో వచ్చే సమస్యలు, జన్యుపరమైన పరిస్థితులు, స్ట్రోక్లు, ఇన్ఫెక్షన్లు మరియు ట్యూమర్ల నుండి మెదడు దెబ్బతినడం వంటి వివిధ కారణాల వల్ల వస్తుంది. దాదావు 50 శాతం కేసులలో, కారణం గుర్తించబడలేదు. జన్యుశాస్త్రంలో పురోగతి, అయితే, గుర్తించదగిన కారణం లేని వ్యక్తులకు కూడా ముందస్తు రోగ నిర్ధారణలను అనుమతిస్తుంది.మహిళలు మరియు పిల్లల కోసం అంకురా హాస్పిటల్ మూర్ఛ వ్యాధితో బాధపడుతున్న మహిళలు మరియు పిల్లలకు ప్రత్యేక సంరక్షణను అందిస్తుంది. స్త్రీలకు, ముఖ్యంగా గర్భధారణ సమయంలో, మూర్ఛలు మరియు మూర్ఛ నిరోధక మందులు తల్లి మరియు పిండం ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తాయి కాబట్టి మూర్ఛను నిర్వహించడం చాలా ముఖ్యం. ఆసుపత్రి యొక్క మల్టీడిసిప్లినరీ బృఎందం పరిస్థితిని పర్యవేక్షించడానికి మరియు నిర్వహించడానికి దగ్గరగా పనిచేస్తుంది, తల్లి మరియు బిడ్డ ఇద్దరికీ సరైన ఆరోగ్య ఫలితాలను నిర్ధారిస్తుంది. పిల్లల కోసం, అంకురా భావోద్వేగ మరియు మానసిక మద్దతుతో పాటు వ్యక్తిగతీకరించిన వైద్య చికిత్సను అందించడం ద్వారా ముందస్తు రోగ నిర్ధారణ మరియు జోక్యంపై దృఎష్టి పెడుతుంది. మానసిక ఆరోగ్య సంరక్షణ అనేది ఆసుపత్రి విధానంలో కీలకమైన అంశం, మూర్ఛ రోగులలో వ్యాకులత మరియు ఆందోళన యొక్క అధిక ప్రాబల్యాన్ని పరిష్కరిస్తుంది. ఒత్తిడి, నిద్ర భంగం, అనారోగ్యం మరియు హార్మోన్ల మార్పులతో సహా మూర్ఛ ట్రిగ్గర్లు ప్రతి వ్యక్తికి మారుతూ ఉంటాయి. రోగనిర్ధారణ తరచుగా శారీరక పరీక్ష, వైద్య చరిత్ర మరియు ఇతర పరిస్థితులను తోసివుచ్చడానికి పరీక్షలను కలిగి ఉంటుంది. చికిత్సలో యాంటీ-సీజర్ మందులు, కీటోజెనిక్ డైట్ వంటి ఆహార చికిత్సలు మరియు కొన్ని సందర్భాల్లో, శస్త్రచికిత్స లేదా మెదడు ఉద్దీపన పరికరాలు ఉంటాయి. అంకురా హాస్పిటల్ యొక్క రోగి-కేంద్రకృఎత విధానం, తాజా వైద్యపరమైన పురోగతులను కలుపుకొని, మూర్ఛ వ్యాధితో జీవిస్తున్న వారి జీవన నాణ్యతను మెరుగుపరచడం, ముఖ్యంగా మహిళలు మరియు పిల్లలు, ఆరోగ్యకరమైన భవిష్యత్తు కోసం సమగ్ర సంరక్షణను అందించడం లక్ష్యంగా పెట్టుకుంది

# మార్చ్ 2న డేసిబుల్ డాష్ 2025

## • రన్ ఫర్ హియరింగ్ • 3వ తేదీ నుంచి 10వ తేదీ వరకు ఉచిత స్క్రీనింగ్ పరీక్షలు




జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్; వినికిడి సమస్యల పై అవగాహన కల్పించేందుకు మార్చ్ 2వ తేదిన గచ్చిబౌలి లో డేసిబుల్ డాష్ 2025-రన్ ఫర్ హియరింగ్ రన్ కు సంబంధించిన పోస్టర్ ను డా. శ్రీ ప్రకాష్, ఈ ఎన్టి సర్జన్ ఫౌండేషన్ చైర్మన్, డా. అశ్విని అమరేశ్వర్, ఫౌండేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ తో పాటు జడ్జి అమిత రాణి లోక్ అదాలత్, కీర్తి కొలంబస్ కాఫీ అధినేత డాక్టర్. సోనాలి చతుర్వేది (అనస్థీషియా), ఎంఏ (క్లినికల్ సైకాలజీ), కన్సల్టెంట్, శిరీష ఇంటెలిజెన్స్ ఐజి, డా. ప్రేమ్ నాత్ బల్లా అడ్వైసర్ తెలంగాణ ఆడియాలజిస్ట్ అండ్ స్పీచ్ లాంగ్వేజ్ పాథాలజిస్టు అసోసియేషన్, డా. ఆరిఫ్ షేక్ ట్రెజరర్ కలిసి పంజాగుట్ట లోని కొలంబస్ కాఫీ - ధ కోజీ ఈటరి నందు ఆవిష్కరించారు. డా. శ్రీ ప్రకాష్★ మాట్లాడుతూ 2కే , 5కే , 10కే , వర్చువల్ రన్ తో పాటు ఉచిత స్క్రీనింగ్ పరీక్షలను మైక్రోకేర్ ఈఎన్టి సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ జూబ్లీహిల్స్, కేపీహెచ్బి బ్రాంచ్ నందు వారం ( వచ్చేనెల 3 నుంచి 10వ తేదీ) రోజులపాటు ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. వినికిడి లోపాలతో బాధపడుతున్న వారు తమ ఫౌండేషన్ వెబ్సైట్లో పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. రిజిస్ట్రేషన్ కోసం మా వెబ్సైట్ ను, 9122233354, 9122233374 సంప్రదించాలన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మౌర్య ఫౌండేషన్, మైక్రో ఈఎన్ టీ★ ఆస్పత్రుల సంయుక్త ఆధ్వర్యంలో 2కే , 5కే , 10కే అండ్ వర్చువల్ రన్ ను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వినికిడి సమస్యల పట్ల నిర్లక్ష్యం వహిస్తుండడంతో ఎంతోమంది పూర్తిగా వినికిడి కోల్పోతున్నారని అన్నారు. అభివృఎద్ధి చెందిన దేశాలలో శిశువు జన్మించిన వెంటనే వినికిడి పరీక్షలు నిర్వహించి సమస్యలను గుర్తిస్తే తక్షణమే చికిత్సలు అందిస్తారని చెప్పారు. అటువంటి విధానం దేశంలో లేకపోవడంతో వినికిడి సమస్యతో జన్మించిన వారు తగిన సమయంలో చికిత్సలు అందించకపోతే జీవితకాలం వినికిడి లోపంతో బాధపడాల్సిన పరిస్థితి నెలకొంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో వినికిడి సమస్యల ప్రాధాన్యత, స్క్రీనింగ్ పరీక్షలు, ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఆధునిక చికిత్స విధానాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించిన నిమిత్తం రన్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ★డెసిబెల్ డాష్ కేవలం పరుగు మాత్రమే కాదు-ఇది వినికిడి ఆరోగ్యం గురించి అవగాహన పెంచడానికి మరియు వినికిడి సవాళ్లతో జీవిస్తున్న వారికి మద్దతునిచ్చే శక్తివంతమైన ఉద్యమం★ ఈ ఈవెంట్ విభిన్నమైన వ్యక్తులను మరియు సంస్థలను ఏకం చేస్తుంది. రన్నర్లు, వైద్యులు, పారామెడికల్ నిపుణులు, ఐటి కంపెనీలు, ఫార్మాస్యూటికల్ దిగ్గజాలు, క్రీడా ప్రముఖులు, సామాజికవేత్తలు, కళాకారులు, ప్రభావశీలులు, ప్రముఖ పౌరులు, రాజకీయ నాయకులు మరియు ఆరోగ్య ఔత్సాహికులు ఒక కీలకమైన కారణాన్ని సాధించేందుకు కలిసి వస్తారు. ఈ సందర్భంగా ★డా. అశ్విని అమరేశ్వర్★ మాట్లాడుతూ వినికిడి ఆరోగ్యం గురించి ప్రపంచవ్యాప్త అవగాహనను పెంపొందించడం, ముందస్తుగా గుర్తించడాన్ని ప్రోత్సహించడం మరియు వినికిడి లోపాలతో ఉన్న వ్యక్తులను కలుపుకొని మరియు ఆకర్షణీయమైన ఈవెంట్ ద్వారా మద్దతు ఇవ్వడం మా లక్ష్యం అని తెలిపారు.

# 20న సినీనటి విజయనిర్మల జయంతి వేడుకలు

ముషీరాబాద్,మేజర్న్యూస్ : శ్రుతిలయ సీల్‌వెల్ కార్పొరేషన్,కళాకారుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో ఈనెల 20న మధ్యాహ్నం 1గం. నుండి రాత్రి 10గం.లవరకు సినీనటి విజయనిర్మల జయంతి సభ నిర్వహించనున్నారు. 'జంధ్యాల' సినీసుస్వరాలు70 న నిర్వహిస్తున్నారు. 75సంవత్సరాల వజ్రోత్సవ సంచిక ఆవిష్కరణ 'విజయక్రిష్ణా'సిల్వర్‌క్రౌన్ అవార్డు 2025 ప్రదానం చేయనున్నారు. ఈమేరకు గాయని ఆమని ఓ పత్రికాప్రకనలో తెలిపారు. ముఖ్యఅతిథిగా శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ హాజరుకానున్నారు. సీల్‌వెల్ బండారుసుబ్బారావు, డా.భీమ్‌రెడ్డి, కోలేటి దామోదర్ గుప్త, సినీనటుడు డా.నరేష్,సినీనటుడు మురళీమోహన్,సినీనటుగు మంచు విష్ణు,దర్శకురాలు నందిని రెడ్డి ,దర్శకుడు అనిల్ రావిపూడి,జంధ్యాల అన్నపూర్ణాదేవి, ప్రదీప్ సినీనటుడు,రచయిత సాయినాథ్.పవిత్రలోకేశ్,అన్నపూర్ణా.
లక్ష్మీ హాజరుకానున్నారు.

# యోగా సాధనపై శిక్షణ, సెమినార్



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :ఆనంద మార్గ ప్రచార సంఘం ఆధ్వర్యంలో ఈనెల 14,15,16 తేదీల్లో మూడు రోజుల పాటు సైదాబాద్, లక్ష్మీనగర్ కాలనీలోని ఆనంద మార్గ్ ఆశ్రమంలో యోగా సాధనపై మూడు రోజుల శిక్షణ తరగతులు, సెమినార్ నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం ప్రతినిధులు ఆచార్య సంపూర్ణానంద్ అవదూత, అచార్య రాజేష్ ఆనంద్ అవదూత, ఆచార్య దివ్యోన్మీసానంద్ అవదూత, ఎ.హనుమంతు తెలిపారు. గురువారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ .. ప్రతి రోజు ఉదయం 6 గంటల నుంచి 7 గంటల వరకు యోగాసనాలు నేర్పిస్తారని, సన్యాసిని దీదీ ఆధ్వర్యంలో మహిళలకు శిక్షణ ఉంటుందన్నారు. ప్రతి రోజు 10 గంటల నుంచి 12 గంటల వరకు, సాయంత్రం 3 గంటల నుంచి 5 గంటల వరకు కోరిక, నిర్లిప్తత, వ్యక్తీకరణ, ప్రతీక, నీటి సంరక్షణ, ప్రాథమిక విధులు, ప్రభాత సంగీతం, సామాజిక అంశాలు, హ్యూమనిజం తదితర అంశాలపై అవగాహన కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. వివరాలకు సెల్: 8944934974.

# జ్ఞానాన్ని పెంచుకోవడం ఐచ్చికం కాదు.. అవసరం

## జాతీయ కార్యశాల ప్రారంభోత్సవంలో స్పష్టీకరించిన హెచ్.సీ.యూ ప్రొఫెసర్ ఉద్ఘాటన



7

హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి: జ్ఞానం నిరంతరం అభివృఎద్ధి చెందుతోందని, ఈ పరిణామ వేగం సంవత్సరాల నుంచి కేవలం రోజులకు చేరుకుందని, అందువల్ల మనల్ని మనం నవీకరించుకోవడం ఇకపై ఐచ్చికం కాదు, అవసరం అని హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ సిబా ఉద్గాట స్పష్టీకరించారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, హైదరాబాదు లోని గణిత శాస్త్ర విభాగం ఆధ్వర్యం లో పెద్ద భాషా నమూనాలు, ఉత్పాదక కృఎత్రిమ మేధస్సు అనే అంశంపై నిర్వహిస్తున్న రెండు రోజుల కార్యశాల ప్రారంభోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనతో లాంఛనంగా ప్రారంభించిన డాక్టర్ ఉద్గాట మాట్లాడుతూ, కృఎత్రిమ మేధస్సు, సాంకేతికతలో వేగవంతమైన పురోగతి గురించి తెలుసుకోవాల్సిన ప్రాముఖ్యత ను నొక్కి చెప్పారు. మౌలిక అంశాలపై పట్టు సాధించడం తప్పనిసరి అయినప్పటికీ, పురోగతికి నిరంతర అభ్యాసం,విచారించే తత్త్వం అవసరమన్నారు. ఆవిష్కరణలకు కీలకం ప్రశ్నించడంలో ఉంది, ఏదైనా ఎందుకు పనిచేస్తుందో, ప్రత్యామ్నాయాలు ఎందుకు ఉన్నాయో అర్థం చేసుకోవడం అవశ్యమని డాక్టర్ ఉద్గాట వ్యాఖ్యానించారు. ప్రారంభోత్సవంలో ఆత్మీయ అతిథిగా పాల్గొన్న ఐఐటీ హైదరాబాద్ ప్రొఫెసర్ మౌనేంద్ర శంకర్ దేశర్కర్ మాట్లాడుతూ, గీతం ఇటువంటి ప్రభావవంతమైన వర్క్ షాపు లను నిరంతరం నిర్వహిస్తున్నందుకు ప్రశంసించారు. ఇందులో పాల్గొంటున్న వారు కృఎత్రిమ మేధస్సుపై జరిగే పరిశోధన, ప్రయోగాల లో చురుకుగా పాల్గొనాలని ప్రోత్సహించారు.ఇది సంక్లిష్టమైన, అభివృఎద్ధి చెందుతున్న రంగం. కృఎత్రిమ మేధస్సు మానవ ఆలోచన ప్రక్రియలను ఎలా అనుకరిస్తుందో అన్వేషించడం ద్వారా, గణనీయమైన మెరుగుదల, పురోగతిని సాధించగలం. ఈ భావనలను నిజంగా అర్థం చేసుకోవడానికి ఆచరణాత్మక అనుభవం కీలకం అని ఆయన పేర్కొన్నారు. కార్యశాల నిర్వాహకులు డాక్టర్ మోతాహర్ రెజా, ప్రొఫెసర్ బీ.ఎం. నాయుడు, అతిథులను సాదరంగా స్వాగతించగా, సమన్వకర్తలు డాక్టర్ డి.మల్లికార్జునరెడ్డి, డాక్టర్ కె.కృఎష్ణ వందన సమర్పణ చేశారు. ఈ కార్యశాల నిపుణుల నేతృఎత్వంలో చర్చలు, ఆచరణాత్మక సెషన్ లు, సహకార అభ్యాసాలతో శుక్రవారం వరకు కొనసాగనుంది.

## ప్రశాంత్ నగర్‌లో సమస్యలన్నీ పరిష్కరిస్తా : కార్పొరేటర్ ప్రేమ్ కుమార్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : ప్రశాంత్ నగర్ కాలనీలో సమస్యలన్నీ అధికారుల దృష్టికి తీసుకుని వెళ్ళి వాటిని సాధ్యమైనంత త్వర గా పరిష్కరిస్తానని ఈస్ట్ ఆనంద్ బాగ్ డివి జన్ కార్పొరేటర్ వై.ప్రేమ్ కుమార్ అన్నారు. గురువారం ఆయన, ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని ప్రశాంత్ నగర్ కాలనీలో పర్యటిం చి స్థానికులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ...తమ కాలనీలో డ్రైనేజీ సమస్యతో పాటు, మంచి నీరు లో-ప్రేజర్ తో వస్తుందని, ఇకనైనా ఈ సమస్య లను పరిష్కరించాలని కార్పొరేటర్ ను కోరా రు. దీనికి వెంటనే స్పందించిన కార్పొరేటర్ మాట్లాడుతూ...కాలనీ వాసులు తన దృష్టికి తీసుకుని వచ్చిన సమస్యలను తప్పకుండా పరిష్కరించేలా తగిన చర్యలు తీసుకుంటా నని తెలిపారు. వెంటనే ఆయా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత జలమండలి అధికారులను కార్పొరేటర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రశాంత్ నగర్ కాలనీ అధ్యక్షుడు నోరి. సత్య మూర్తి, సత్యనారాయణ, సంపత్ రావు, కిషోర్, బ్రమ్మయ్య,రాము,హరికిషన్,దుర్గ దాస్ గౌడ్, రామకృష్ణ, రత్నభూషణం, గోపి, వెంకటసుబ్బయ్య, వసంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వంతెన నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్



నాచారం, మేజర్‌న్యూస్ :నాచారం డివిజన్ పరిధిలోని కార్తీకేయనగర్‌లో నిర్మిస్తున్న వంతెన నిర్మాణ పనులను కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతు అంబేద్కర్‌నగర్ నుండి కార్తీకేయనగర్‌కు వెళ్లే దారిలో పోచమ్మగుడి వద్ద ఉన్న పాత వంతెన స్థానంలో 70 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న నూతన వంతెన స్లాబ్ నిర్మాణ పనులను పరిశీలించినట్లు కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈ బాలకృష్ణ , ఏఈ కీర్తి బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్, కట్ట బుచ్చన్నగౌడ్, భూపాల్‌రెడ్డి, నర్సింగరావు, భాను, స్వామి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# విదేశీయుల పట్ల ట్రంప్ చర్యలు అమానుషం

### ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఐప్సో నేతల నిరసన

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : అమెరికాలోని విదేశీయుల పట్ల ట్రంప్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు దుర్మార్గమని అఖిల భారత శాంతి సంఘీభావ సంఘం (ఐప్సో ) నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అమెరికాలో అక్రమంగా ఉండడంతో పాటు పార్ట్ ఉద్యోగాలు చేస్తున్నారంటూ వారి చేతులు, కాళ్లకు ఇనుప సంకెళ్ళు వేసి సైనిక విమానంలో అవమానకర పద్ధతిలో వారి దేశాలకు తిరిగి పంపించడాని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు . అఖిల భారత శాంతి సంఘీభావ సంఘం తెలంగాణ రాష్ట్ర కమిటి (ఐప్సో) ఆధ్వర్యంలో విదేశీయుల పట్ల అమెరికా ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును నిరసిస్తూ మానవ హక్కులను , అంతర్జాతీయ న్యాయ సుత్రాలను కాపాడాలని డిమాండ్ చేస్తూ గురువారం ట్యాంక్ బండ్ , అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో ఎఐపిఎస్ జాతీయ నేత మాజీ ఎంఎల్ పీస్ అవార్డు గ్రహీత కె.యాదవరెడ్డి, ఐప్సో జాతీయ అధ్యక్ష వర్గ సభ్యులు , ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కాన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్, రాష్ట్ర సమన్వయ ప్రధాన కార్యదర్శి కెవిఎల్, ప్రధాన కార్యదర్శి జి. నాగేశ్వరరావు, రాష్ట్ర అధ్యక్షులు బొమ్మగాని ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐప్సో నాయకులు మాట్లాడుతూ... అమెరికా అధ్యక్షులుగా ట్రంప్ ప్రమాణ స్వీకరం చేసినప్పటి నుంచి అంతర్జాతీయ సమాజంలో ఆందోళనకర పరిస్థితులు నెలకొన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అమెరికాలో ఉన్న విదేశీయులు పార్ట్ టైం ఉద్యోగాలు చేయకూడదని అమానవీయ పద్ధతుల్లో తిప్పిపంపించడం గర్హనీయమన్నాని




పేర్కొన్నారు. ఒకవైపు యుద్ధాలను నిలువరిస్తామని చెబుతూనే మరోవైపు గాజాను సొంతం చేసుకుంటామని, కొంటామని, పాలస్తీనీయులు ఎవరూ తిరిగి రావడానికి వీలులేదంటూ ఇజ్రాయిల్ ఒప్పందాలు చేసుకోవడం లాంటి చర్యలు ప్రపంచ శాంతికి తీవ్ర భంగకరమని తెలిపారు. అమెరికా అధ్యక్షులు ట్రంప్ తన సామ్రాజ్యవాద పెత్తందారి విధానాలతో పాటు విదేశీయుల పట్ల అవమానకర పద్ధతుల్లో వ్యవహరిస్తున్న తీరును మానుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐప్సో రాష్ట్ర నాయకులు ఉమా మహేశ్, జె.కె.శ్రీనివాస్, పోలగాని రవికిరణ్, కిరణ్‌బీ హసన్, నరేంద్ర ప్రసాద్, రజాక్, హర్షద్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లాపూర్‌లో శరవేగంగా రోడ్ల మరమ్మతు పనులు

## నెమలి అనిల్‌కుమార్



నాచారం, మేజర్‌న్యూస్ : మల్లాపూర్ డివిజన్‌లో శరవేగంగా రోడ్ల మరమ్మత్తు పనులు జరుగుతున్నాయని గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నెమలి అనిల్‌కుమార్ తెలిపారు. అధికారుల సహకారంతో మల్లాపూర్ డివిజన్ పరిధిలోని కాలనీలలో రోడ్ల మరమ్మత్తు పనులు శ ం వే గ ంగా జరుగుతున్నాయని తెలిపారు. స్వామి వివేకానందనగర్ కాలనీలో జరుగుతున్న రోడ్ల మరమ్మత్తు పనులను నెమలి అనిల్‌కుమార్ పరిశీలించారు. మల్లాపూర్ డివిజన్ పరిధిలోని కాలనీలలో కూడా పనులను త్వరలో పూర్తి చేయిస్తామని తెలిపారు.

## మహిళా జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :మీడియా సంస్థల్లో వృత్తి పరంగా మహిళా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మహిళా సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అనితా రామచంద్ర ఐఏఎస్ గారి కి తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) మహిళా సంక్షేమ కమిటీ విజ్ఞప్తి చేసింది. సచివాలయంలో ఆమెను కలిసిన ప్రతినిధి బృందం, మహిళా జర్నలిస్టుల సమస్యలను ఆమె దృష్టికి తీసుకువెళ్ళారు. ప్రతి మీడియా సంస్థలో ఇంటర్నల్ కంప్లైంట్స్ కమిటీ ఉండాలనే నిబంధన ఉన్నప్పటికీ అది కూడా అమలు కావడం లేదని వారు విచారం వ్యక్తం చేశారు. విశాఖ గైడ్‌లైన్స్ ప్రకారం ప్రతి మీడియా సంస్థలోనూ జెండర్ సెన్సిటివిటీ వర్క్ షాప్స్ జరగాలనే నిబంధన కూడా కాగితాలకే పరిమితమైందన్నారు. ఇప్పటినుంచైనా విశాఖ గైడ్‌లైన్స్ ప్రతిచోటా అమలు జరిగేలా చర్యలు చేపట్టాలని వారు విజ్ఞప్తి చేశారు. ఐసీసీలో ఇచ్చే ప్రతి కంప్లైంట్ మీడియా అకాడమీ దృష్టికి కూడా తీసుకువచ్చేలా అకాడమీ ఆవరణలో కంప్లైంట్ బాక్స్ ఏర్పాటు చేయాలని వారు కోరారు.తమ సంస్థలో పని చేస్తున్న మహిళా ఉద్యోగుల జాబితాను ప్రతి మీడియా సంస్థ కచ్చితంగా ఆరు నెలలకోసారి మీడియా అకాడమీకి సమర్పించేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వంతో చర్చించి, విధివిధానాలను రూపొందించి, మహిళా జర్నలిస్టుల సంక్షేమానికి తగు చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రటరీ గారు హామి ఇచ్చారు. మహిళా జర్నలిస్టుల సమస్యలపై ఆమె సానుకూలంగా స్పందించారు. ఈ ప్రతినిధి బృందంలో టీయూడబ్ల్యూజే మహిళా సంక్షేమ కమిటీ బాధ్యులు కళ్యాణం రాజేశ్వరీ, యశోద, వాకా మంజుల, ఉన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా కొనసాగిస్తున్న అవినాష్ కామర్స్ కాలేజ్ యాజమాన్యంపై సిపికి ఫిర్యాదు చేసిన మేకపోతుల




హైదరాబాద్ / మేజర్ న్యూస్ : నిబంధనలు పాటించకుండ, విద్యార్థుల తల్లీ దండ్రుల పై ఫీజులు వసూలుకు రౌడీ లను ఉపయోగిస్తున్న,
అవినాష్ కాలేజ్ ల పై హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ కు, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్ గురువారం పిర్యాదు చేసారు, నిబంధనలకు విరుద్ధంగా కాలేజ్ నడుపుతూ, విద్యార్థుల,తల్లిదండ్రులపై, ప్రయివేటు సైన్యంను (బౌన్సర్స్)ను ఏర్పాటు చేసుకొని దౌర్జనానికి దిగుతున్నారని ఆయన ఆరోపించారు. ఆర్థిక ఇబ్బందుల వలన ఫీజు కట్టని విద్యార్థులను ఇంటర్నల్ పరీక్షలు రాయనివ్వకుండా ఫీజును కట్టడానికి ఏమాత్రం సమయం ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని, తల్లిదండ్రులను మీ పిల్లల భవిష్యత్ మా చేతులల్ల ఉంది జాగ్రత్త అని బెదిరింపులకు దిగుతున్నారని మేకపోతుల వెల్లడించారు. సమస్యను పరిష్కరించాలని పోలీస్ కమిషనర్ హైదరాబాద్కు పిర్యాదు అందజేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో, గణపతి బిక్కు మహరాజ్, ఆజాద్ సోషల్ జస్టిస్ పార్టీ వ్యవస్థపక అధ్యక్షులు, ఎర్ర శ్రీవారి గౌడ్, ఉపాధ్యక్షుడు తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆర్‌టిసి, బీసీ ఉద్యోగుల సంఘం నూతన అధ్యక్షుడు లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షుడు గుర్రం పవన్ కుమార్ గౌడ్

సీతాఫలమండి, మేజర్ న్యూస్: తెలంగాణ ఆర్‌టిసి బిసి ఉద్యోగుల సంఘం



సికింద్రాబాద్ రీజియన్ అధ్యక్షులుగా లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు గుర్రం పవన్ కుమార్ గౌడ్‌ను ఎన్నుకున్నారు. జూబ్లీ బస్టాండ్ లోని సంఘం కార్యాలయంలో జరిగిన కార్యవర్గ సమావేశంలో అధ్యక్షులు తిరుపతయ్య, ప్రధాన కార్యదర్శి, నిరంజన్‌లు ఈ మేరకు ప్రకటించారు. ఆర్‌టిసి లో పనిచేస్తున్న బీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం అనుక్షణం ప్రయత్నం చేస్తానని పవన్ కుమార్ గౌడ్ హామీ ఇచ్చారు. తెలంగాణ ఆర్‌టిసి, బీసీ ఉద్యోగుల సంఘం నూతన అధ్యక్షుడు లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షుడు గుర్రం పవన్ కుమార్ గౌడ్.



# హై బిజ్ టీవీ బిజినెస్ ఎక్స్ లెన్స్ అవార్డ్స్ 2వ ఎడిషన్ గ్రాండ్ సక్సెస్

## కార్యక్రమంలో పాల్గొన్న, ఐటీ, పరిశ్రమలు వాణిజ్య శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

## హెచ్ఐసీసీ నోవాటెల్ లో కార్యక్రమ నిర్వహణ,60కి పైగా పురస్కారాలు అందజేత



హైదరాబాద్,మేజర్ న్యూస్: హై బిజ్ టీవీ బిజినెస్ ఎక్స్ లెన్స్ అవార్డ్స్ 2వ ఎడిషన్ విజయవంతం చేశారు. గురువారం హైదరాబాద్ హెచ్ఐసీసీ నోవాటెల్ లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఐటీ, పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వివిధ రకాల వ్యాపారాల్లో రాణిస్తున్న సంస్థలు, వ్యక్తులకు హై బిజ్ టీవీ బిజినెస్ ఎక్స్ లెన్స్ అవార్డులను అందజేశారు. 60కి పైగా పురస్కారాలు అందులో ఉన్నాయి.శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ,టీజీఐఐసీ వైస్ చైర్మన్, ఎండీ విష్ణువర్ధన్ రెడ్డి, డాక్టర్ లయన్ వై కిరణ్ (హానరరీ కాన్సుల్ ఆఫ్ బల్గేరియా, సీఈవో - సుచిరిండియా గ్రూప్), రవీందర్ రెడ్డి (మార్కెటింగ్ డైరెక్టర్ - భారతి సిమెంట్),వేణు వినోద్ (మేనేజింగ్ డైరెక్టర్ -సైబర్ సిటీ బిల్డర్స్, డెవలపర్స్), వంశీకృష్ణ మారెళ్ల (చైర్మన్ - మహా న్యూస్),ఎం.రాజ్ గోపాల్ (మేనేజింగ్ డైరెక్టర్ - హై బిజ్ టీవీ- తెలుగు నౌ),డాక్టర్ జె. సంధ్యారాణి (మేనేజింగ్ డైరెక్టర్ -హై బిజ్ టీవీ ఎల్.ఎల్.పి) తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వాణిజ్యం, వ్యాపారం లేకుండా.. ప్రభుత్వాలు, వ్యవస్థలు నడువలేవని మంత్రి శ్రీధర్ బాబు చెప్పారు. అలాంటి కీలక రంగాల్లో అమూల్యమైన సేవలు అందించిన వారిని హై బిజ్ టీవీ గుర్తించి అవార్డులు ఇవ్వడం గొప్ప విషయమని కొనియాడారు. దీన్నొక మంచి ప్రయత్నంగా అభివర్ణించారు. ఇందుకోసం కృషి చేస్తున్న హై బిజ్ టీవీ యాజమాన్యానికి,సిబ్బందికి అభినందనలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఈ ఏడాది కాలంలో ప్రభుత్వం.. వ్యాపార రంగాభివృద్ధికి అనుకూలమైన వాతావరణాన్ని కల్పించిందని, రాష్ట్ర ప్రగతికి యువ నాయకత్వం కృషి చేస్తోందని తెలిపారు. 2023లో తెలంగాణ అభివృద్ధి 2ఎక్స్ గా ఉంటే.. రాబోయే నాలుగేళ్లలో దాన్ని 10ఎక్స్ చేరుస్తామని ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వంపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయబోమని మంత్రి శ్రీధర్ బాబు హామీ ఇచ్చారు. తెలంగాణకు పెట్టుబడులు వెల్లువెత్తుతున్నాయని, దావోస్ లో జరిగిన వరల్డ్ ఎకనమిక్ ఫోరంలో 1.7 లక్షల కోట్ల ఇన్వెస్ట్ మెంట్స్ ను మన రాష్ట్రం సాధించడమే అందుకు నిదర్శనమని గుర్తు చేశారు. పారిశ్రామికవేత్తలు, వ్యాపారులు రాష్ట్రానికి ఆదాయాన్ని సమకూర్చడంలో కీలకంగా ఉంటున్నారని ఆయన తెలిపారు. అలాంటి వారిని హై బిజ్ టీవీ ప్రోత్సహించి.. అవార్డులతో సత్కరించడం గొప్ప విషయమని ప్రశంసించారు. పారిశ్రామిక రంగాభివృద్ధికి ప్రభుత్వ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. హై బిజ్ టీవీ బిజినెస్ ఎక్స్ లెన్స్ అవార్డ్స లో భాగంగా 11 మందికి లెజెండ్ పురస్కారాలను అందజేశారు. అలాగే సీఎస్ఆర్ కేటగిరీలో ఉత్తమ గ్రూప్ గా ఐటీసీకి అవార్డు దక్కింది. దీనిపై పురస్కార గ్రహీతలు సంతోషం వ్యక్తం చేశారు. వ్యాపార రంగంలో రాణిస్తున్న వారిని గుర్తించి హై బిజ్ టీవీ ఇలా సత్కరించడం సంతోషకరమని చెప్పారు. రాబోయే రోజుల్లో ఇలాంటి మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు.

# 'ఘంటసాల' పాటలు... 'పంచామృతం'..!

## కార్పొరేటర్ గున్నాల సునీతయాదవ్





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: సినీ గాయకుడు, సంగీత దర్శకుడు, పద్మశ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావు తెలుగు వారి హృదయాలలో పదిలంగా ఉంటారని మౌలాలి డివిజన్ కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ అన్నారు. ఘంటసాల వెంకటేశ్వర రావు 51వ వర్ధంతి సందర్భంగా జాతీయ సాహిత్య పరిషత్ ఆధ్వర్యం లో మౌలాలి డివిజన్ పరిధిలోని ప్రశాంత్ గార్డెన్ లో నిర్వహించిన సంగీత విభావరి కార్యక్ర మానికి ఆమె ముఖ్య అతిథిగా హజరైనారు. దైవభక్తి, దేశభక్తి ప్రధాన అంశంగా పాటల పోటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మౌలాలి కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ దంపతులు మాట్లాడుతూ... తెలుగు పాట ఉన్నంత వరకూ 'ఘంటసాల' ప్రతి తెలుగు వారిలో చిరంజీవిగా నిలిచి ఉంటారన్నారు. ఆయన పాడిన పాటలు నాడు-నేడు తెలుగు సంగీత అభిమానులకు పంచామృతం అన్నారు. ఆయన పాడిన పాటలను తెలుగు వారు ఎన్నటికి మరచి పోలేరని అన్నారు. తన మధురమైన గాత్రంతో ఘంటసాల వేలాది పాటలు పాడి, తెలుగు వారి మదిని మైమరిపించారని తెలిపారు. దాదావు నాలుగు గంటలు సాగిన ఈ సంగీతవిభావరి ఆహుతులను అసాంతం అలరించింది. ఈ కార్యక్రమంలో ఎక్కువ మంది పిల్లలు పోటీకి హాజరవడం సంతోషించదగ్గ పరిణామం.

# వర్గీకరణ చట్టరూపం దాల్చకముందే లోపాలను సరిజేయాలి

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : ఎస్సీలలోని అన్ని కులాలకు తహసీల్దార్ ద్వారా కుల ధృవీకరణ పత్రాలు జారీ చేయాలని, వర్గీకరణ చట్టరూపం దాల్చకముందే లోపాలను సరిచేయాలని ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. షమీమ్ అక్తర్ నివేదికలో లోపాలు ఉన్నాయని అన్నారు. గురువారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్లో మిత బియ్యాల్వార్ సంఘం అధ్యక్షుడు యంద్రపల్లి రాంబాబు అధ్యక్షతన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఎస్సీలలోని కొన్ని కులాలకు తహసీల్దార్ ద్వారా చాలా కులాలకు ఆర్డీవో కుల ధృవీకరణ పత్రాలు జారీ చేయడం వల్ల అనేక సమస్యలు తలెత్తుతున్నాయని, వీటిని పరిష్కరించేందుకు అన్ని కులాలకు తహసీల్దార్ ద్వారా ధృవీకరణ పత్రాలు జారీ చేసే విధంగా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయాలన్నారు. గ్రూప్ 2 లో ఉన్న ఇబ్బందులను ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లామని, వాటిని సవరించి అన్ని కులాలకు న్యాయం చేయాలన్నారు. ఉప కులాలైన నేతకాని, ఒలియా దాసరి వంటి కులాలకు అన్యాయం జరిగిందని న్యాయం చేయాలన్నారు. మహార్, నేతకాని, గోసంగి కులాలు మాల కుల ధ్రువీకరణ పత్రాలు తీసుకుంటున్నారని, అవసరం అయితే మాలలను డి గ్రూప్లో చేర్చి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ రిజర్వేషన్ల ద్వారా అభివృద్ధి చెందిన అధికారులు అన్ని రంగాలలో వెనుకబడిన డక్కలి వంటి కులాలను దత్తతను తీసుకుని వారి అభివృద్ధికి సహకరించాలన్నారు. రాబోయే రోజుల్లో అట్టడుగులో ఉన్న అన్ని కులాల అభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తామన్నారు. ఉమ్మడి రిజర్వేషన్ల ద్వారా నష్టం వారికి వర్గీకరణ ద్వారా కూడా నష్టపోకుండా తగు న్యాయం చేస్తామన్నారు. మాదిగలతో పాటు అన్యాయానికి గురైన అన్ని కులాల పక్షాన పోరాడుతామని మిత అయ్యల్వార్ అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ వెంకటేశం, ప్రొఫెసర్ శ్రీనివాస్, జర్నలిస్టు ఇస్మాయిల్, కృష్ణ ,బాలకృష్ణ, రాములు తదితరులు పాల్గొన్నారు.

# వేసవి సెలవుల్లో కాశ్మీర్ టూర్

## అందరికి అందుబాటులో 33 శాతం సబ్సిడీతో..



హైదరాబాద్, మేజర్ న్యూస్: ఈ వేసవి కాలంలో 33 శాతం సబ్సిడీతో 'కాశ్మీర్ టూర్' విహార యాత్రికులకు మధురానుభూతి కలగజేయనున్నట్లు భారతీయ రైల్వే సౌత్స్టార్ రైల్ ప్రతినిధి విఘ్నేష్ తెలిపారు. ఇండియన్ రైల్వేలు, భారత్ గౌరవ్ ట్రైన్ ఆపరేటర్ సౌత్ స్టార్ రైల్, టూర్ టైమ్స్ ఇండియాతో కలిసి కాశ్మీర్, ఆగ్రా, ఢిల్లీ, అమృతసర్ వంటి ప్రముఖ గమ్యస్థానాలకు వేసవి సెలవుల ప్రత్యేక రైలు టూర్ కలదన్నారు. ఈ 15 రోజుల ప్రత్యేక ప్యాకేజీ ఏప్రిల్ 2, 2025న ప్రారంభమవుతుందని తెలిపారు. బుకింగ్లు ఇప్పుడు ఓపెన్ అయ్యాయన్నారు. 1ఏసీ, 2ఏసీ, 3ఏసీ, స్లీపర్ కోచ్లు అందుబాటులో ఉన్నాయన్నారు. ఎంటర్టైన్మెంట్ సిస్టమ్, సీసీటీవీ కెమెరాలు, టూర్ మేనేజర్, హౌస్కీపింగ్, భద్రతా సిబ్బందితో అత్యంత సురక్షితంగా ప్రయాణం చేయవచ్చన్నారు. సైట్సీయింగ్, హోటల్ వసతి, రాత్ర బస ఉంటుందన్నారు. ప్రయాణం అంతటా దక్షిణ భారతీయ భోజనం కలదన్నారు. పర్యాటక ప్రాంతాల సందర్శన సమయంలో లగేజీని కోచ్లో ఉంచే సౌకర్యం ఉందన్నారు. ఈ పర్యటన వృద్ధుల కోసం ప్రత్యేకంగా రూపొందించబడిందని తెలిపారు. ఇందులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఎల్టీసీ, ఎల్ఎఫ్సీ సౌకర్యం అందుబాటులో ఉందన్నారు. ఈ ప్రత్యేక ప్యాకేజీ 3ఏసీ రూ.49,900, 2ఏసీ రూ.60,100, 1ఏసీ రూ.65,500 కలదన్నారు. బుకింగ్ కోసం .., ఫోన్ నెంబర్ 7305 85 85 85లో సంప్రదించాలని కోరారు.

# అయోధ్య బాలరాముడిని దర్శనం చేసుకున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి గురువా రం తన కుటుంబ సభ్యులతో కలిసి అయోధ్య బాలరాముడిని దర్శనం చేసుకు న్నారు. ఆయనతో పాటు తన సతీమణి మర్రి మమత రెడ్డి, కుమారుడు ధీరెన్ రెడ్డి, మాజీమంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి తదితరులు అయోధ్య బాలరాము డిని దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రజలు ముఖ్యంగా మల్కాజిగిరి నియోజక వర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆ శ్రీరామున్ని కోరుకున్నానని తెలిపారు.


# ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సరోజినీ నాయుడు జయంతి వేడుకలు





కొండాపూర్,మేజర్ న్యూస్ : స్వాతంత్ర్యసమర యోధులను ఆదర్శంగా తీసుకొని దేశానికి సేవ చేయాల్సిన సామాజిక బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉందని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ అన్నారు. గురువారం స్వాతంత్ర సమర యోధురాలు సరోజినీ నాయుడు జయంతి వేడుకలు కొండాపూర్ డివిజన్ పరిధిలోని మాదాపూర్ లోని ప్రభుత్వ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై సరోజినాయుడు చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సరోజిని 1879 ఫిబ్రవరి 13న హైదరాబాద్లోని ఒక బెంగాలీ కుటుంబంలో జన్మించారు. చివరికి బ్రిటిష్ వారి నుండి భారతదేశాన్ని విముక్తి చేయడానికి భారత జాతీయ కాంగ్రెస్ ఉద్యమం వైపు ఆకర్షితులయ్యారు. నేటి మహిళా నాయకురాళ్ళు ఆవిడ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని, మహిళా సంపూర్ణ అక్షరాస్యతకు, ఇంటా, బయటా మహిళల భద్రతకు, సంక్షేమానికి, సంపూర్ణ మహిళా సాధికారతకు కృషి చేయడమే ఆమెకు మనమిచ్చే నిజమైన నివాళులు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆంగ్ల అధ్యాపకులు సుబ్బలక్ష్మి, ఆర్. మంగ, మాధురి, మధుసూదన్ రెడ్డి తదితర అధ్యాపకులు, విద్యార్థులు, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అపార్ ఐడీ రూపొందించడంలో..అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీకి గుర్తింపు


- తెలంగాణలోనే మొదటి స్థానం అభినందనీయం
- కళాశాల విద్య సంచాలకురాలు దేవసేన,కేంద్ర విద్యా శాఖ డిప్యూటీ సెక్రటరీ రోహిత్ త్రిపాఠి
- రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీల వీసీలకు మార్గనిర్దేశం చేసిన, అంబేద్కర్ వర్సిటీ వీసీ ప్రొ. ఘంటా చక్రపాణి







హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన జాతీయ నూతన విద్యా విధానం 2020 లో భాగంగా అపార్ ఐడీ లను రూపొందించడంలో జాతీయ స్థాయిలో డా. బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ గుర్తింపు పొందడం గర్వకారణమని రాష్ట్ర కళాశాల విద్య శాఖ సంచాలకురాలు ఏ. దేవసేన, ఐఏఎస్ పేర్కొన్నారు. 2024 25 విద్యా సంవత్సరానికి గాను యూజీసీ ఇచ్చిన మార్గదర్శాకాల ప్రకారం దేశంలో అన్ని విశ్వవిద్యాలయాల్లో తెలంగాణ నుంచి జాతీయ స్థాయిలో డా. బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ 75 శాతం విద్యార్థులకు అపార్ (ఆటోమేటెడ్ పర్మనెంట్ అకాడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ) ఐడీ క్రియేట్ చేశారని వివరించారు. రెండు రోజుల క్రితం జాతీయ స్థాయి లో నిర్వహించిన సమీక్ష కార్యక్రమంలో ఈ విషయాన్ని వెల్లడించారని, డా. బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ మొదటి స్థానంలో ఉన్నట్లు పేర్కొనడం సంతోషాన్ని ఇచ్చిందన్నారు. ఈ సందర్భాన్ని దృష్టిలో పెట్టుకొని రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాల విద్యార్థుల కు పూర్తి స్థాయిలో అపార్ ఐడీ క్రియేట్ చేయాలనే లక్ష్యంతో ముందుకు వెళ్లుతున్నట్లు ఆమె వివరించారు. దీంతో దేశంలోని ఏ రెగ్యులర్, ఓపెన్ యూనివర్సిటీ చేయలేని పనిని డా. బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ ఎలాంటి ప్రణాళికతో సాధించిందో ఓ కేస్ స్టడీగా ఇతర విశ్వవిద్యాలయాలకు డా. బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ వీసీ ప్రొ. ఘంటా చక్రపాణి తో బుధవారం సాయంత్రం పవర్ పాయింట్ ప్రసెన్టేషన్ ఇప్పించారు. ఈ సందర్భంగా వీసీ ప్రొ. ఘంటా చక్రపాణి మాట్లాడుతూ విద్యార్థులకు అడ్మిషన్ సమయంలోనే అపార్ ఐడీ ఆవశ్యకతను వివరిస్తూ సూచనలు, సలహాలు ఇచ్చామని, కేంద్ర కార్యాలయంలో హెల్ప్ డెస్క్, కాల్ సెంటర్ ద్వారా, కంప్యూటర్ సెంటర్ సిబ్బంది ఎప్పటికప్పుడు విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారని వివరించారు. సాంకేతిక పరమైన సమస్యలు వస్తే నిపుణులు వెంటనే ఆ విద్యార్థికి అవసరమైన సహాయాన్ని అందిస్తూ అపార్ ఐడీ పూర్తి చేసేలా ప్రయత్నం చేశామని దీంతో ఎక్కువ మంది విద్యార్థులు అపార్ ఐడీ పొందేలా చేశామని వెల్లడించారు. తమ విశ్వవిద్యాలయం 2013 నుంచే ఆన్లైన్ లో అడ్మిషన్ ప్రక్రియను ప్రారంభించడం కూడా ఉపయోగపడిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర విద్యా శాఖ డిప్యూటీ సెక్రటరీ రోహిత్ త్రిపాఠి డా. బి. ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొ. వి. బాలకిస్టా రెడ్డి, కార్యదర్శి శ్రీరాం వెంకటేష్,రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీల ఉప కులపతులు, రిజిస్ట్రార్ లు తదితరులు పాల్గొన్నారు.




ఏజెన్సీ అడ్డా పుస్తక ఆవిష్కరణ - అర్చన పురోహిత్, ఉపాసన పురోహిత్, హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో ; ఏజెన్సీ అడ్డా - పుస్తక ఆవిష్కరణ, భారతదేశంలో అభివృద్ధి చెందుతున్న ఛ50,000 కోట్ల సేవా పరిశ్రమలో విప్లవాత్మక మార్పులకు సెట్ చేయబడింది. గురువారం హైదరాబాద్లోని టి-హబ్, నాలెడ్జ్ సిటీలో ఏజెన్సీ అడ్డా పుస్తకాన్ని రచయిత అర్చన పురోహిత్, ఏజెన్సీ అడ్డా సహ వ్యవస్థాపకురాలు ఉపాసన పురోహిత్ ఆవిష్కరించారు.




# కాలనీ అభివృద్ధి కాంక్షిస్తూ సత్యనారాయణ స్వామి వ్రతం



కూకట్ పల్లి మేజర్ న్యూస్: సమాజాన్ని భగవంతుడు చల్లగా చూడాలని అందరి అభివృద్ధియే సమాజ అభివృద్ధి అంటూ కాలనీలో అందరూ సుభిక్షంగా ఉండాలని కాంక్షిస్తూ సత్యనారాయణ స్వామి వ్రతానికి శ్రీకారం చుట్టారు. కైతలాపూర్ ప్రాంతంలోని రైన్ బౌ విస్ట తెలుగు బ్రాహ్మణ సంక్షేమ సమితి ఆధ్వర్యంలో గురువారం మాఘ మాస పౌర్ణమి సందర్భంగా సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వారి వ్రతమును చాలా వైభవంగా పవిత్ర వాతావరణంలో ఘనాపాఠి గరిమెళ్ళ శ్రీనివాస శర్మఆధ్వర్యంలో జరుపుకున్నారు. సంక్షేమ సమితి అధ్యక్షులు రఘురాం పాటిబండ , ఉపాధ్యక్షులు రమేశ్ కుమార్ కాకనవరం, సంయుక్త కార్యదర్శి జయరాం కోడూరు, కార్యదర్శి వెంకట హవిర్యాజి సూరి, కార్యవర్గ సభ్యులైన డాక్టర్ రామారావు చదలవాడ, జయంత్ కుమార్ వేలూరి, శ్రీరామ చంద్ర పెద్దిభట్ల, మరియు రామదాసు ఆత్మకూరు తదితర సభ్యులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రేమ పంచిన ప్రేమ దక్కును!

ముషీరాబాద్ మేజర్ న్యూస్ : ప్రేమ మనసును అర్థం చేసుకునే మెడిసిన్.నిన్నుగా ఆహ్వానించే ఆర్ద్రత.స్నేహానికి మించినది ప్రేమ.ఇది మత్తు కాదు..రీఛార్జ్! ఆనందాల్ని పంచుకోవడానికి ముసురుకున్న భాదను తొలగించేది ప్రేమే!అమలిన ప్రేమ తత్వం ; జీవన బంధాల్ని అర్థం చేసుకోవడం...ఒక్కప్పుడు..నేడు కామంతో కలిపిన స్నేహమే ప్రేమగా లివింగ్ రిలేషన్ షిప్ గా పరిణామం చెందిందని భావిస్తున్నారు.కానీ బంధంలో ప్రేమ భాద్యత లు కలసి ఉండాలానేదే నిజం.ఇప్పుడు పాస్ లవ్ ల కాలం.శాశ్విత బంధాలు లేవు.సంకేతికత పెరిగిన తరువాత లవ్ కు అర్థం మారిపోలే!వార్తల్లో చూస్తున్నాం ప్రేమ వికృతిత రూపాలు..దారుణాలు..పేరెంట్ తమ పిల్లల విషయం లో ఆందోళనకు గురవుతున్నారు.ప్రేమ వలలో చిక్కి పేరెంట్స్ కూడా జీవితాల్ని హిసాయపూరితం చేసుకుంటున్నారు.మానవ నైజాన్ని అంచనావేసి బంధాల్ని బలోపేతం చేసుకోవాలి.రెండు వైపులా పదునైనా కత్తి లాంటిది ప్రేమ.మంచికీ ఎంత ఉపయోగమో విధ్వంశానికి అదే దోహదకారి!ప్రేమ పేరుతో సవాలక్ష మోసాలు..అవసరాలు. దారుణాలు తొంగిచూస్తున్నాయి.వాట్సాప్ ఇంటర్నెట్ ఫేస్ బుక్. .ఇంకా బోలెడు టెక్నాలజి ప్రేమ కొత్త వుంతలు తొక్కుతుంది.సమాజ పోకడలని అర్థం చేసుకుని జాగ్రత్త పడక పోతే ప్రేమ పేరుతొ బతుకుల్ని బుగ్గిపాలు చేసుకోవడం ఖాయం.యూత్ నేడు కెరీర్ పై శ్రద్ధ చూపుతూ తెలివిగా ఉంటు ఫ్యామిలీ పేరెంట్స్ ఫ్రెండ్షిప్ లపై స్పష్టమైన అవగాహనతో ఉంటున్నారు.ఇ ది శుభ పరిణామం .ప్రేమ పంచిన ప్రేమ దక్కును అనేది ముమ్మాటికి నిజం!

## సెయింట్ ఆన్స్ హైస్కూల్లో ఆవేర్నెస్ అండ్ ఇంటరాక్షన్ కార్యక్రమం.....



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః నార్త్ జోన్ పరిధిలోని గోపాలపురం పోలీస్ స్టేషన్ పరిధిలోగల సెయింట్ ఆన్స్ హైస్కూల్లో గోపాలపురం డివిజన్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా 350 మంది విద్యార్థినులకు ఆవేర్నెస్ ప్రొగ్రామ్ అండ్ ఇంటరాక్షన్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నార్త్ జోన్ డి.సి.పి. ఎస్.రాశ్మి పెరుమల్ పాల్గొని విద్యార్థిలకు తగిన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గోపాలపురం డివిజన్ ఏ.సి.పి. సుబ్బయ్య,ఇన్స్పెక్టర్ నరేష్తోపాటు పాఠశాల యాజమాన్యం టీచర్లు,విద్యార్థినులు పాల్గొన్నారు.

## 16న బాలానందం వేడుకలు..

ముషీరాబాద్,మేజర్న్యూస్ ఃవేయిపున్నముల బాలానందం శీర్షికన ఈనెల 16న 85వసంతాలస బాలానందం వేడుక రవీంద్రభారతిలో ఆదివారం సా.6గం.లకు నిర్వహించనున్నారు. ఆంధ్ర బాలానంద సంఘంచే సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తారు. జేవీకామేశ్వరి(అధ్యక్షులు), కలగ కృష్ణమోహన్,డా.స్వర్ణబాల ఈ వేడుకను సమన్వయం చేస్తున్నారు.

# మహిళ బాక్సర్కు అభినందనలు

## ఎమ్మెల్యే పద్మారావు గౌడ్



హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో; నగరానికి చెందిన మహిళా బాక్సర్ సిల్వరి వర్షిత బాక్సింగ్ ఛాంపియన్షిప్ ను సాధించి తెలంగాణా రాష్ట్ర ఉత్తమ మహిళా బాక్సర్ గా షీల్డును కైవసం చేసుకున్న నేపథ్యంలో సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ ఆమెను అభినందించారు. గురువారం మోండా మార్కెట్ లోని తన నివాసంలో కలుసుకున్న వర్షిత ను అభినందించి, రాష్ట్రానికి మంచి పేరు తేవాలని, మున్ముందు రోజుల్లో మరింతగా రాణించాలని పద్మారావు గౌడ్ ఆకాంక్షించారు. ఆమెను తన వంతు ప్రోత్సహిస్తానని పేర్కొన్నారు. బాక్సింగ్ కోచ్ మనోజ్ రెడ్డి కూడా పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యార్థులకు అండగా ఉంటాం

## -కార్పొరేటర్ కొలను లక్ష్మి బాల్ రెడ్డి



సనత్ నగర్,మేజర్ న్యూస్: రౌండ్ టేబుల్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అండగా ఉంటామని సనత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కొలను లక్ష్మి బాల్ రెడ్డి అన్నారు. విద్యార్థుల సంఖ్య పెరగడంతో పాఠశాలలో స్థలాభావం నెలకొంది.దీంతో కొందరు విద్యార్థులకు బడి ఆవరణలోనే నేలపై పాఠాలు చెప్పే పరిస్థితి నెలకొంది.విషయాన్ని పాఠశాల హెడ్మాస్టర్ మీరోజ్ బ్రహ్మచారి కార్పొరేటర్ కు తెలియజేశారు.ఆయన వినతి మేరకు పాఠశాలను సందర్శించి పరిస్థితిని అర్థం చేసుకున్న కార్పొరేటర్ టీఆర్టీలోని ఓ భవనాన్ని పాఠశాల అవసరాల కోసం కేటాయించారు.అక్కడ తరగతులు నిర్వహించేందుకు జెక్ కాలనీకి చెందిన శ్రీహరి అనే దాత సహకారంతో మరమ్మతులు చేయించారు. అనంతరం తరగతులు నిర్వహించుకునేందుకు ఏర్పాట్లు చేశారు.ఈ మేరకు గురువారం భవనాన్ని అందుబాటులోకి తెచ్చారు.కార్యక్రమంలో భాగంగా కార్పొరేటర్ కొలను లక్ష్మి బాల్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఎటువంటి సమస్య వచ్చినా తనకు తెలియజేయాలని కోరారు.చదువు ఎంతో విలువైనదని పేర్కొన్నారు.దాతల సహకారంతో మరిన్ని వసతులు కల్పిస్తానని హామీనిచ్చారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సనత్ నగర్ అధ్యక్షుడు కొలను బాల్ రెడ్డి,నాయకులు శ్రీనివాస్,జమీర్ బేగ్,పురుషోత్తం,రౌండ్ టేబుల్ పాఠశాల ఉపాధ్యాయులు చంద్రకళ, మూల భాస్కర్,చెన్నకేశవ్,హరిణి,అనురాధ, రామ్ భాయ్,శ్వేత,పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాలనీ అభివృద్ధి కాంక్షిస్తూ సత్యనారాయణ స్వామి వ్రతం



కూకట్ పల్లి మేజర్ న్యూస్: సమాజాన్ని భగవంతుడు చల్లగా చూడాలని అందరి అభివృాఎద్ధియే సమాజ అభివృాఎద్ధి అంటూ కాలనీలో అందరూ సుభిక్షంగా ఉండాలని కాంక్షిస్తూ సత్యనారాయణ స్వామి వ్రతానికి శ్రీకారం చుట్టారు. కైతలాపూర్ ప్రాంతంలోని రైన్ బౌ విస్ట తెలుగు బ్రాహ్మణ సంక్షేమ సమితి ఆధ్వర్యంలో గురువారం మాఘ మాస పౌర్ణమి సందర్భంగా సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వారి వ్రతమును చాలా వైభవంగా పవిత్ర వాతావరణంలో ఘనాపాఠి గరిమెళ్ళ శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో జరుపుకున్నారు. సంక్షేమ సమితి అధ్యక్షులు రఘురాం పాటిబండ , ఉపాధ్యక్షులు రమేశ్ కుమార్ కాకనవరం, సంయుక్త కార్యదర్శి జయరాం కోడూరు, కార్యదర్శి వెంకట హవిర్యాజి సూరి, కార్యవర్గ సభ్యులైన డాక్టర్ రామారావు చదలవాడ, జయంత్ కుమార్ వేలూరి, శ్రీరామ చంద్ర పెద్దిభట్ల, మరియు రామదాసు ఆత్మకూరు తదితర సభ్యులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రతి పౌరుడు దేశ భద్రతకు పాటు పడాలి : నర్సారెడ్డి భూపతిరెడ్డి

దుండిగల్ మేజర్ న్యూస్ : ప్రతి పౌరుడు ఛత్రపతి శివాజీని ఆదర్శంగా తీసుకొని దేశ భద్రతకు పాటు పడుతూ దేశ హితం కోసం ముందు కెళ్లాలని నర్సారెడ్డి భూపతిరెడ్డి అన్నారు. గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని పోచమ్మగడ్డ ఛత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డిని కమిటీ సభ్యులు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రశాంత్ గౌడ్, శివాజీ యూత్ అధ్యక్షులు విష్ణుకాంత్, నరసింహ, తిరుపతి, మాసన్న, అశోక్, సాంబశివ తదితరులు పాల్గొన్నారు.



## చర్లపల్లి డివిజన్ బిజేపి అధ్యక్షుడిగా చల్లా ప్రభాకర్



కాప్రా,మేజర్ న్యూస్..కాప్రా సర్కిల్ పరిధిలోని చర్లపల్లి డివిజన్ నూతన అధ్యక్షుడిగా కుషాయిగూడ కు చెందిన చల్లా ప్రభాకర్ నియమితులైనారు. ఈ మేరకు బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు,ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్వీ ఎస్ ఎస్ ప్రభాకర్ ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా చల్లా ప్రభాకర్ మాట్లాడుతూ క్రమశిక్షణతో పనిచేసే ప్రతి కార్యకర్తకు భారతీయ జనతా పార్టీలో ప్రాధాన్యత లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నాధం,అనంద్ గౌడ్,నర్సింగరావు,లక్ష్మణ్ గౌడ్,వెంకులు,సహదేవ్ గౌడ్,శ్రీకాంత్,నవీన్,బోలే శ్రీనివాస్ ముదిరాజ్,రాంబాబు,నాగమణి,రామకృాఎష్ణ,చంద్రకళ లు పాల్గొన్నారు.

## ఉరేసుకుని యువకుడు సూసైడ్



హయత్ నగర్, మేజర్ న్యూస్ః మనస్తాపంతో యువకుడు సూసైడ్ చేసుకున్న ఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ లక్ష్మారెడ్డి పాలెంలోని సూర్యవంశం కాలనీకి చెందిన గుంజ ఆనంద్ క్యాటరింగ్ చేసేవాడు. మంగళవారం తనకు రావాల్సిన డబ్బుల విషయమైన రంగనాయకుల గుట్టలోని భారతి కొడుకు విఘ్నేశ్ను అడుగగా, అక్కడ గొడవ జరిగింది. అదేరోజు రాత్ర విఘ్నేశ్, అతడి తల్లి భారతి, మరికొంత మందితో కలిసి గొడవ గురించి మాట్లాడేందుకు ఆనంద్ ఇంటికి రావడాన్ని గమనించి ఇంట్లోకి వెళ్లి తలువులు పెట్టుకున్నాడు. దీంతో వారు అక్కడి నుంచి వెళ్లిపోయారు. తర్వాత రోజు ఉదయం తల్లి గుంజ శాంతమ్మ తలువు తట్టగా తీయకపోయేసరికి అనుమానం వచ్చి కిటికీలో నుంచి చూడగా ఆనంద్ ఉరివేసుకున్నాడు. వెంటనే ఇంటి ఓనర్ సురేశ్ సహాయంతో రూమ్ తలువులు పడగొట్టి కిందకు దించారు. తల్లి శాంతమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

## మంచినీటి పైప్ లైన్ లీకేజీ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే,కార్పొరేటర్



కాప్రా,మేజర్ న్యూస్..మీర్ పేట్ హెచ్ బికాలనీ డివిజన్ పరిధిలోని కృాఎష్ణానగర్ మెయిన్ రోడ్డులో మంచినీటీ సరఫరా రిజర్వాయర్ మెయిన్ పైప్ లైన్ లీకేజీ మరమత్తు పనులను స్థానిక కార్పోరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ తో కలిసి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మరమత్తు పనులను వెంటనే పూర్తి చేసి ప్రజలకు మంచినీరు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ చీఫ్ జనరల్ మేనేజర్ నాగేందర్,డిప్యూటీ జనరల్ మేనేజర్ సతీష్,ఎఈ వేణుగోపాల్,నాయకులు ప్రభాకర్ రెడ్డి,దండెం నరేందర్,నిసార్ అహ్మద్ గోరి తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణాపై కొనసాగుతున్న దాడులు



హయత్ నగర్, మేజర్ న్యూస్: ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ, అక్రమంగా ఇసుక తవ్వకాలు, రవాణా చేపట్టే వారిపై రాచకొండ పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. గురువారం రెండో రోజు కొనసాగిన స్పెషల్ డ్రైవ్ లో ఎల్బీనగర్ జోన్ 26 కేసులు నమోదయ్యాయి. ఈ సందర్భంగా రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు మాట్లాడుతూ.. ఇసుక మాఫియాను అరికట్టడంలో రాచకొండ పోలీసులు శక్తి వంచన లేకుండా కృాఎషి చేస్తున్నారని, ఇసుక అక్రమ రవాణా చేసే వారిపై మరింత కఠినంగా వ్యవహరించి, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఇక ముందు కూడా తమ దాడులు ఇలాగే కొనసాగుతాయని, నేరస్తులను ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు.

## బీఆర్ఎస్ పార్టీ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ



చందానగర్,మేజర్ న్యూస్ : బీఆర్ఎస్ పార్టీ డైరీ, క్యాలెండర్ ల ఆవిష్కరణ కార్యక్రమాన్ని గురువారం చందానగర్ పార్టీ సీనియర్ నాయకులు పార్నంది శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హఫీజ్ పేట్ టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వాళ్ళ హరీష్ ముఖ్య అతిదిగా హాజరై డైరీ తో పాటు క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకుందన్నారు. ప్రజల సంక్షేమం కోసం బీఆర్ఎస్ అప్పుడు ఇప్పుడు ఎప్పుడు అందుబాటులో ఉంటుందని, పార్టీ కార్యకర్తలు నాయకులు పదేళ్లకి అండగా నిలుస్తారన్నారు. ఈ కార్యక్రమంలో బాబు మోహన్ మల్లేష్, ఎండి సలీం, పి వై రమేష్, జనార్దన్ గౌడ్, మల్లేష్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్,డి .యాదగిర, వంశీ కృాఎష్ణారావు, రంగారావు, మహేష్ బాబు, కృాఎష్ణారావ ,ఉమామహేశ్వరరావు, బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వనస్థలిపురంలో శ్రీశ్రీశ్రీ పద్మావతీ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం ముందు తాత్కాలిక షెడ్డు నిర్మాణాన్ని అడ్డుకున్న జిహెచ్ఎమ్‌సి

- షెడ్డు నిర్మాణానికి వేసిన పిల్లర్ కూల్చివేత
- అధికారుల తీరుపై ఆలయ కమిటీ, భక్తులు, హిందూ సంఘాల ప్రతినిధుల ఆగ్రహం
- అధికారుల తీరును ఖండించిన ఆలయ కమిటీ, విహెచ్‌పి, ఆర్.ఎస్.ఎస్





వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః వనస్థలిపురంలోని శ్రీశ్రీశ్రీ పద్మావతీ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం పాలకవర్గం భక్తుల సౌకర్యార్ధం తాత్కాలికంగా ఏర్పాటు చేయాలనుకున్న షెడ్డు నిర్మాణాన్ని జిహెచ్ఎమ్‌సి అధికారులు అడ్డుకున్నారు. కాలనీ వాసులకు, స్థానికులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని నీడ కోసం ఏర్పాటు చేయాలనుకున్న చిన్న షెడ్డు నిర్మాణాన్ని అడ్డుకోవడం హేయమైన చర్య అని దేవాలయ కమిటి ప్రతినిదులు, భక్తులు, విశ్వహిందూ పరిషత్ ప్రతినిదులు ఖండించారు. కాలనీలలో అనేక అక్రమ నిర్మాణాలు జరుగుతున్నా కూడా పట్టించుకోని అధికారులు, కేవలం భక్తుల సౌకర్యార్ధం వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని వేయాలనుకున్న షెడ్డు నిర్మాణాన్ని అడ్డుకోవడం పట్ల వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం ఆలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు వారు మాట్లాడుతూ రాకపోకలు తక్కువగా ఉండే దేవాలయం ముందు ఎవరికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాటు చేయాలనుకున్న షెడ్డు నిర్మాణానికి సచివాలయనగర్ కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు అభ్యంతరం చెప్పడం తగదన్నారు. కాలనీల వీధుల్లో ప్రజా రవాణాకు ఇబ్బంది కలిగే విధంగా ర్యాంపులు, కార్ల పార్కింగ్ కోసం షెడ్డు వేసుకుంటే లేని అభ్యంతరం భక్తుల నీడ కోసం వేసే షెడ్డు నిర్మాణం పట్ల రావడం బాధాకరమన్నారు. ఈ విషయం భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధ ంగా ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయం పై కాలనీ వాసులు, తాము చర్చించుకుంటున్న తరుణంలో జిహెచ్ఎమ్‌సి వారు షెడ్డు నిర్మాణం కోసం వేసిన పిల్లర్‌ను కూల్చి వేయడం హేయమైన చర్య అన్నారు.

# శారదానగర్‌లో భరతముని స్మరణ దివస్ కార్యక్రమం

- భరతముని నాట్య శాస్త్ర కృషిని కొనియాడిన వక్తులు
- వేదాంతం పాండు రంగ శర్మ దంపతులకు సత్కారం
- డాక్టర ఎన్.సికృష్ణకుమారికి నాట్య ప్రభ బిరుదు, సత్కారం
- ఆకట్టుకున్న చిన్నారుల నృత్య ప్రదర్శనలు





వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః వనస్థలిపురం శారదానగర్‌లోని పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయం, సాంస్కార భారతి రంగారెడ్డి జిల్లా సమితి వనస్థలిపురం సంయుక్తంగా నిర్వహించిన నాట్య కళకు ఆద్యుడు భరతముని స్మరణ దివస్‌కార్యక్రమం విజయవంతంగా జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు భరతముని నాట్య శాస్త్రంలో చేసిన కృషిని వివరిస్తు కొనియడారు. ఈ సందర్భంగా పూజ్య నాట్య గురువులు శ్రీ వేదాంతం పాండు రంగ శర్మ దంపతులను సత్కరించారు. శ్రీ మతి డాక్టర్ ఎన్.సి కృష్ణకుమారి కి నాట్య ప్రభ బిరుదు ను అందజేసి ఘనంగా సత్కరించారు. కార్యక్రమాన్ని పురస్కరించుకొని చిన్నారులు నిర్వహించిన నృత్య ప్రదర్శనలు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సంస్కార భారతి తెలంగాణ ప్రాంత సంగీత విధా ప్రముఖ్ ఉదయ్‌కుమార్, రంగారెడ్డి జిల్లా సమితి వనస్థలిపురం సంస్కార భారతి ప్రసిడెంట్ పి. కృష్ణాదిశేషు, ఉపాధ్యక్షులు డా. ఎస్. అప్పారావు, పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయం ప్రతినిది సి.వి సుబ్బారావు, యజ్ఞ భగవాన్, కళాభారతి అధ్యక్షులు కొప్పోలు జగన్నాధరావు, శారదానగర్ కాలనీ సెక్రటరీ కె.ఎల్. ఎన్ రావు, వివిధ రంగాల ప్రముఖులు, పెద్దలు, మహిళలు అధిక సంఖ్యలో కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగిందని, కార్యక్రమ వ్యాఖ్యతలు వి. సూర్యప్రకాష్, సిహెచ్.వి.ఆర్.కె మూర్తిలు తెలియజేశారు.

## మహమ్మాయి దేవి అమ్మ వారి సేవలో కౌలె జగన్నాథం

- ఆలయాల సందర్శనతో మానసిక ఉల్లాసం
- అఖిల భారత విశ్వకర్మ మహాసభ అధ్యక్షులు కౌలె జగన్నాథం



వనస్థలిపురం, మేజర్ న్యూస్ః ఆలయాల సందర్శన ద్వారా మానసిక ప్రశాంతత చేకూరుతుందని, మానసిక ప్రశాంతత, శారీరక ఉల్లాసం కోసం కొంత సమాయాన్ని ఆలయాల సందర్శనకు కెటాయించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదం తెలిపారు. ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మిక చింతన ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు. మంగళపల్లి మహమ్మాయి దేవిని కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్న జగన్నాదం అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మ వారిని దర్శించుకున్న వారిలో అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర గౌరవ అధ్యక్షురాలు సావిత్రి పట్నాల, ప్రచార కార్యదర్శి కొల్లోజు సురేష్‌చారి, రాష్ట్ర యూత్ అధ్యక్షులు కౌలె అభిషేక్ లు ఉన్నారు. అమ్మ వారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ శాంతులతో ఉండాలని, శాంతి సమాజం ఏర్పాటు కావాలని ఈ సందర్భంగా జగన్నాదం ఆకాంక్షించారు.

# పీడీఎస్ బియ్యం పట్టివేత



హయత్ నగర్, మేజర్ న్యూస్ః అక్రమంగా నిల్వ ఉంచిన పీడీఎస్ బియ్యాన్ని గురువారం పోలీసులు పట్టుకున్నారు. హయత్ నగర్ సీఐ నాగరాజు గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. హయత్ నగర్ పరిధిలోని బంజారా కాలనీలో పీడీఎస్ బియ్యాన్ని నిల్వ ఉంచినట్లు వచ్చిన సమాచారంతో దాడులు నిర్వహించామన్నారు. ఎండీ మోసిన్ అనే వ్యక్తిని పట్టుకుని విచారించగా, మోసిన్, సలీం, శ్రీకాంత్ కలిసి ప్రజల వద్ద రేషన్ బియ్యాన్ని తక్కువకు కొని ఎక్కువ ధరకు విక్రయించేందుకు సేకరిస్తామని చెప్పాడు. అన్నటి బియ్యాన్ని బంజారా కాలనీలో కిరాయికి తీసుకున్న ఇంట్లో నిల్వ ఉంచి, జహీరాబాద్‌లో ఎక్కువ ధరకు అమ్మడానికి సిద్ధంగా ఉంచామన్నారు. సుమారు 58 బస్తాలు అనగా 26 క్వింటాళ్ల బియ్యాన్ని, మూడు యాక్టీవా స్కూటీలను స్వాదీనం చేసుకున్నామని, నిందితులపై కేసు నమోదు చేసి విచారిస్తున్నామని సీఐ తెలిపారు.



# అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా అందిస్తాం

11 కె.వి కొత్త లైన్ ప్రారంభోత్సవంలో రంగారెడ్డి జోన్ చీఫ్ ఇంజనీర్ పాండ్యనాయక్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః వినియోగదారులకు మెరుగైన విద్యుత్ సేవలు అందించాలనే లక్ష్యంతో విద్యుత్ శాఖ ముందుకు సాగుతుందని, అందులో భాగంగా కాలనీలలో అవసరమైన చోట కొత్త విద్యుత్ లైన్‌లు ఏర్పాటు చేస్తున్నట్లు విద్యుత్ శాఖ రంగారెడ్డి జోన్ ఛీఫ్ ఇంజనీర్ పాండ్యనాయక్ తెలిపారు. నందనవనం సబ్ స్టేషన్ నుండి కొత్తగా ఏర్పాటుచేసిన 11 కె.వి విద్యుత్ లైన్, 11 కె.వి వి.సి.బిని ఛీఫ్ ఇంజనీర్ పాండ్య నాయక్, సరూర్‌నగర్ సర్కిల్ ఎస్.ఇ మాధవరెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా అగ్రికల్చర్ కాలనీ, వెంకటేశ్వర కాలనీల ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు పాల్గని విద్యుత్ వినియోగ దారులకు మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతో విద్యుత్ శాఖ ముందుకు సాగుతుందన్నారు. విద్యుత్ సిబ్బంది సేవలు ఎలా ఉన్నాయంటు కాలనీ వాసులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలు వీధుల్లో స్థంభాలు, నియంత్రికలు కావాలని కాలనీల వాసులు కోరారు. స్పందించిన సి.ఇ తగు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించార. ఈ కార్యక్రమంలో చంపాపేట డివిజనల్ ఇంజనీర్ రాజేందర్, బిఎన్‌రెడ్డినగర్ ఎ.ఇ శివకుమార్, విద్యుత్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వనస్థలిపురం ప్రభుత్వ పాఠశాలలో ఇన్నోవేషన్ ఫెయిర్

- ప్రతిభ చూపిన విధ్యార్థులకు బహుమతుల ప్రధానం
- అభినందించిన ప్రధానోపాధ్యాయురాలు దుర్గాలత






వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః వనస్థలిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 6 నుండి పదవ తరగతి విధ్యార్థులచే అగస్య ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఇన్నోవేషన్ ఫెయిర్ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విధ్యార్థులు సుమారు 30 వివిధ రకాల ప్రాజక్టులను ప్రదర్శించి వాటి ప్రాధాన్యతను వివరించారు. ఈ సందర్భంగా అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విధ్యార్థులకు మొదటి, రెండవ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు దుర్గలత మాట్లాడుతూ విధ్యార్థులలో దాగిఉన్న ప్రతిభను వెలకి తీయడానికి ఇన్నోవేషన్ ఫెయిర్‌లు ఎంతో ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఆధ్యాపక బృందం, అగస్య ఫౌండేషన్ ఇగ్నేటర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.